తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
బుధవారం | పేజీలు : 08
24 జూన్ 2026





# బీ అలర్ట్

## భారీ వర్షాలపై ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

- మయూరి నగర్ సమస్యల పరిష్కారానికి త్వరిత చర్యలు
- నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడాలి
- ప్రతి కాలనీలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలి
- శేరిలింగంపల్లి అభివృద్ధికి కృషి చేస్తాం : ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

**భారీ వర్షాలవల్ల కాలనీలలో నెలకొన్న పలు సమస్యలు, ముంపు ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడాలని, వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సీఎంసీ అధికారులను సూచించారు. వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యలపట్ల పూర్తిస్థాయిలో అధికారులు సన్నద్ధం అవ్వాలని, మాన్సూన్ సిబ్బందిని అప్రమత్తంగా ఉండేలా చూడాలని, అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశాలు జారీ చేశారు.**

**శేరిలింగంపల్లి, జూన్ 23 (జనం సాక్షి):**

రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. సోమవారం రాత్రి భారీ వర్షాలతో శేరిలింగంపల్లిలోని ఆయా ప్రాంతాలు అతలాకుతలమైన నేపథ్యంలో మంగళవారం ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించి ప్రజలకు పలు సూచనలు చేశారు.

ప్రస్తుతం అకస్మాత్తుగా వర్షాలు ముంచుకొచ్చి తమ బీభత్సంతో అనేక ఇబ్బందులను కలిగిస్తున్నందున శేరిలింగంపల్లి వాసులు అత్యవసరం తప్పితే ఎవరూ బయటకు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షం కారణంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని మయూరి నగర్ కాలనీ, శ్రీల గార్డెన్, శ్రీరంగపురం, డైనమిక్ కాలనీ, హైటెన్షన్ లైన్ రోడ్, శ్రీ లక్ష్మీ నగర్ తదితర కాలనీలలో ఏర్పడిన సమస్యలు, ముంపు ప్రాంతాల్లో సీఎంసీ కమిషనర్ తదితరులతో కలిసి ఆయన పర్యటించారు.

మయూరి నగర్ కాలనీ సమస్యలను పరిష్కరించాలని, వన్ డే వన్ వార్డ్ కార్యక్రమంలో భాగంగా కాలనీలలో నెలకొన్న సమస్యలు, చేపట్టవలసిన అభివృద్ధి పనులపై సీఎంసీ కమిషనర్ సృజనతో ప్రత్యేకంగా చర్చించారు. అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీ, పార్కుల అభివృద్ధి, సుందరీకరణ చేపట్టాలని కోరారు. ప్రతి కాలనీలో ప్రజలంతా తమ ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని, వర్షపు నీటిని ఒడిసి పట్టుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు శ్రీకాంతిని, గోవర్ధన్, రూపాదేవి, దుర్గా ప్రసాద్, నాయకులు, కార్యకర్తలు, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ విధులను సమర్థవంతంగా నిర్వహించండి

- యోగాను దినచర్యలో భాగం చేసుకోవాలి
- 150 గ్రేహౌండ్స్ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ
- ప్రజలతో మర్యాదగా వ్యవహరించి విశ్వాసం పెంచాలి
- వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలని సూచన

2



## పోలీసు శాఖ ప్రతిష్టను పెంపొందించే విధంగా విధులు నిర్వహించాలి

- వృత్తి నైపుణ్యం, క్రమశిక్షణ మరియు ప్రజాసేవా దృక్పథంతో పనిచేయాలి.
- ప్రజల మధ్య సమన్వయాన్ని పెంపొందించడంలో విపిఓ వ్యవస్థ కీలక పాత్ర
- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా

2

## డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలి

2




## నాణ్యమైన విత్తనాలను కొనండి

### ఏఎంసీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు



రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం విత్తనమేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఎంసీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్, డిసిసి ఉపాధ్యక్షుడు భీమ్ రెడ్డి హాజరై మాట్లాడుతూ.. రైతులు 7 రకాల సన్న వడ్లను పండించాలని, వర్షాలకు అనుగుణంగా కంది, పెసర, మినుము, కూరగాయలు పంటలు పండించాలని తెలిపారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు ఫర్టిలైజర్ షాపుల్లో అందుబాటులో ఉండే విధంగా ఈ విత్తన మేళను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ అధికారి పరిమళ మాట్లాడుతూ.. మండలానికి 4 కేజీల చొప్పున 100 ప్యాకెట్ల కంది మినీకిట్లు వచ్చాయని, నేటి నుండి అంటే 24.06.2026 నుండి కంది మినీకిట్ల పంపిణీ చేస్తామన్నారు. రైతులు పట్టాదార్ పాస్ పుస్తకం, ఆధార్ కార్డు తీసుకుని స్వయంగా వచ్చి విత్తనాన్ని పొందగలరని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గోపాల్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలు, ఆధునిక సాగు పద్ధతులతో రైతులకు మేలు

### చౌదరిగూడెం రైతు వేదికలో విత్తన మేళా విజయవంతం

- అధిక దిగుబడి వరి రకాలు, పంటల వైవిధ్యీకరణపై అవగాహన
- నానో యూరియా వినియోగం ద్వారా దిగుబడి మెరుగు
- రైతులు ధృవీకరించిన విత్తనాలే కొనుగోలు చేయాలి

2





## నాణ్యమైన విత్తనం ఎంపిక.. పంట దిగుబడితో రైతుకు లాభం

- ఆధునిక సాగు పద్ధతులు,పంటల యాజమాన్యంపై రైతులకు అవగాహన
- తలకొండపల్లి రైతు వేదికలో విత్తనమేళా విజయవంతం
- ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహా

**తలకొండపల్లి జూన్ 23(జనంసాక్షి):** రైతులకు నాణ్యమైన,ధ్రువీకరించిన విత్తనాలు అందించడంతో పాటు ఆధునిక సాగు పద్ధతులు,పంటల యాజమాన్యంపై రైతులకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఏఎంసీ చైర్మన్ యాట గీత నరసింహా తెలిపారు.వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో తలకొండపల్లి మండల రైతు వేదికలో మంగళవారం విత్తన మేళా ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఎంసి చైర్మన్ గీత,జిల్లా వ్యవసాయ సంచాలకులు రమాదేవి,లు హాజరై ప్రసంగించారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం,రైతు సంక్షేమం,వ్యవసాయ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. విత్తన మేళాలో నాణ్యమైన ధ్రువీకరించిన విత్తనాల వినియోగం,అధిక దిగుబడులు ఇచ్చే వంగడాల ఎంపిక, పంటల

➤ మిగతా 2లో..

# ట్రాఫిక్ విధులను సమర్థవంతంగా నిర్వహించండి



**శేరిలింగంపల్లి, జూన్ 23 (జనం సాక్షి):** రోజురోజుకీ సవాలుగా మారుతున్న ట్రాఫిక్ నిర్వహణ తీరుపై సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ మంగళవారం కొన్ని సూచనలు చేశారు. ఈ మేరకు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ విధుల నిర్వహణ కోసం ప్రత్యేక శిక్షణ పొందిన 150 మంది గ్రేహౌండ్స్ పోలీసు సిబ్బందితో సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయం ఆవరణలోని ఆడిటోరియంలో సమావేశమయ్యారు.

వారం రోజులపాటు కొనసాగిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న సిబ్బందితో సిపి మాట్లాడి, శిక్షణలో నేర్చుకున్న అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. ట్రాఫిక్ విధులను సమర్థవంతంగా నిర్వహించడం, ప్రజలతో మర్యాదగా వ్యవహరించడం, ట్రాఫిక్ నియంత్రణలో పాటించాల్సిన విధానాలపై ఈ సందర్భంగా ఆయన విలువైన సూచనలను అందజేశారు. శిక్షణలో ట్రాఫిక్ నిర్వహణ, ట్రాఫిక్ ఇంజనీరింగ్, చట్టపరమైన అంశాలవంటి విషయాలపై ఇండోర్, అవుట్‌డోర్ తరగతుల ద్వారా అవగాహన కల్పించినట్లు వివరించారు.

అలాగే హెల్మెట్ వినియోగం, లేన్ క్రమశిక్షణ, రాంగ్ సైడ్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి ఉల్లంఘనలపై తీసుకోవాల్సిన చర్యలను విశ్లేషణాత్మకంగా వివరించారు. ట్రాఫిక్ విధులకు ఆటంకం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించిన పోలీస్ బాస్ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచాలని చెప్పారు. ప్రమాదాలవల్ల కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని, ప్రతి పోలీసు సిబ్బంది ప్రజల్లో బాధ్యతాయుతమైన డ్రైవింగ్‌పై చైతన్యం కల్పించాలని సూచించారు.

ఐటీ కారిడార్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ట్రాఫిక్ ఒత్తిడి ఎక్కువగా ఉంటుందని, అక్కడ ఎంతో ఓపికతో అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. వర్షాకాలంలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండి, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని శిక్షణ తీసుకున్న వారికి హితబోధ చేశారు. సాధ్యమైనంతవరకు ప్రజలకు తక్షణ సహాయం అందించాలని, తద్వారా పోలీసు శాఖపై ప్రజల విశ్వాసం మరింత పెరిగేలా కృషి చేయాలని పేర్కొన్నారు. తమ ప్రవర్తన, పనితీరుతో పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిసిపీలు టి. అన్నపూర్ణ, సుధీంద్ర, శేషాద్రిని రెడ్డి, సాయి మనోహర్, సంజీవ్, శేరిలింగంపల్లి ట్రాఫిక్ ఏడిసిపి హనుమంతరావు, ట్రాఫిక్ అడ్మిన్ ఏడిసిపి నరేందర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## మాధవ్ నగర్ కాలనీ సమస్యల పరిష్కారానికి మధుయాష్కి గౌడ్‌కు వినతిపత్రం అందజేత



**హయత్ నగర్, జూన్ 23 (జనం సాక్షి) :**
ఎల్బీనగర్ నియోజకవర్గం లోని కర్మన్‌ఘాట్ డివిజన్ మాధవ్ నగర్ కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాలనీ అధ్యక్షుడు గోపాల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో టీపీసీసీ క్యాంపెయినింగ్ కమిటీ చైర్మన్, ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మధుయాష్కి గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కాలనీలో రోడ్లు, డ్రైనేజీ లైన్లు, మ్యాన్‌హోల్స్, బెంచ్ వర్క్స్, విద్యుత్ సమస్యలు, పాడైపోయిన ఇంటర్నల్ ఎలక్ట్రిక్ పోల్స్, ప్రమాదకరంగా రోడ్ల మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాలు, దెబ్బతిన్న వైరింగ్ వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.

కాలనీలో విద్యుత్ అంతరాయం తరచూ ఏర్పడుతున్న నేపథ్యంలో రెండు కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా రోడ్ నెం.1, రోడ్ నెం.7లో సమస్యలు అధికంగా ఉన్నాయని వివరించారు. మాధవ్ నగర్ సంక్షేమ సంఘం భవనానికి మొదటి అంతస్తు నిర్మాణం చేపట్టాలని, కాలనీలో తరచూ జరుగుతున్న దొంగతనాలను అరికట్టేందుకు మెయింటెనెన్స్‌తో కూడిన సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని గోపాల్ కోరారు. కాలనీలోని అన్ని మౌలిక వసతులను అభివృద్ధి చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాధవ్ నగర్ కాలనీ జాయింట్ సెక్రటరీ ఉయ్యాల యాదయ్య గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కడారి రాజేష్ యాదవ్, కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ దేవాలయ మాజీ ధర్మకర్త పూల నాగరాజు, కర్మన్‌ఘాట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మోతాల విజయ్ కుమార్ గౌడ్, తదితరులు పాల్గొని వినతిపత్రాన్ని సమర్పించారు.

## నాణ్యమైన విత్తనం ఎంపిక..

# పంట దిగుబడితో రైతుకు లాభం

వైవిధ్యీకరణ,నీటి లభ్యతకు,అనుగుణమైన పంటల సాగు,సమగ్ర పంట సంరక్షణ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా బీపీటీ 5204,ఆర్ఎన్ఆర్ 15048 (తెలంగాణ సోనా),హెచ్ఎంటీ సోనా,కేఎన్ఎం 1638,కేఎన్ఎం 7715, డబ్ల్యూజీఎల్ 44,జై శ్రీరామ్ తదితర అధిక దిగుబడి వరి రకాలను రైతులకు పరిచయం చేశారు.అలాగే అధిక నీటి అవసరం ఉన్న పంటలకు ప్రత్యామ్నాయంగా కంది, పెసర, మినుములు,శనగలు,నువ్వులు,కూరగాయల పంటలను సాగు చేయాలని సూచించారు.నానో యూరియా వినియోగం వల్ల నత్రజని ఎరువుల సామర్థ్యం పెరగడంతో పాటు సాధారణ యూరియా వినియోగం తగ్గి దిగుబడి మెరుగుపడుతుందని వివరించారు.రైతులు ధృవీకరించిన విత్తనాలనే కొనుగోలు చేయాలని,విత్తన ప్యాకెట్లపై లాట్ నంబర్,మొలక శాతం,గడువు తేదీలను తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు.అనంతరం రైతులకు ఉచితంగా కంది విత్తనాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆమనగల్ ఏడిఏ శోభారాణి,తలకొండపల్లి మండల సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు కటికల శేఖర్ యాదవ్,మండల వ్యవసాయ అధికారిని రేణుక చక్రవర్తిని,ఏఎంసి డైరెక్టర్ అజీమ్,మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి,వ్యవసాయ విస్తరణ అధికారులు,నాయకులు శ్రీను, రాజునాయక్, రైతులు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలు, ఆధునిక సాగు పద్ధతులతో రైతులకు మేలు

**జిల్లేడు చౌదరిగూడ (జనం సాక్షి):** మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చౌదరిగూడెం రైతు వేదికలో నిర్వహించిన విత్తన మేళా (సీడ్ మేళా) ప్రచార కార్యక్రమం విజయవంతంగా జరిగింది. రైతులకు నాణ్యమైన ధృవీకరించిన విత్తనాలు అందించడంతో పాటు ఆధునిక సాగు పద్ధతులు, పంటల యాజమాన్యంపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని మండల వ్యవసాయ అధికారి రాజేందర్ రెడ్డి తెలిపారు.

విత్తన మేళాలో నాణ్యమైన ధృవీకరించిన విత్తనాల వినియోగం, అధిక దిగుబడులు ఇచ్చే వంగడాల ఎంపిక, పంటల వైవిధ్యీకరణ, నీటి లభ్యతకు అనుగుణమైన పంటల సాగు, సమగ్ర పంట సంరక్షణ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బీపీటీ-5204, ఆర్ఎన్ఆర్-15048 (తెలంగాణ సోనా), హెచ్ఎంటీ సోనా, కేఎన్ఎం-1638, కేఎన్ఎం-7715, డబ్ల్యూజీఎల్-44, జై శ్రీరామ్ తదితర అధిక దిగుబడి వరి రకాలను రైతులకు పరిచయం చేశారు. అలాగే అధిక నీటి అవసరం ఉన్న పంటలకు ప్రత్యామ్నాయంగా కంది, పెసర, మినుములు, శనగలు, నువ్వులు, కూరగాయల పంటలను సాగు చేయాలని సూచించారు. నానో యూరియా వినియోగం వల్ల నత్రజని ఎరువుల సామర్థ్యం పెరగడంతో పాటు సాధారణ యూరియా వినియోగం తగ్గి దిగుబడి మెరుగుపడుతుందని వివరించారు. రైతులు ధృవీకరించిన విత్తనాలనే కొనుగోలు చేయాలని, విత్తన ప్యాకెట్లపై లాట్ నంబర్, మొలక శాతం, గడువు తేదీలను తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ జగదీశ్వర్, ఎంపీడీఓ హన్మంత్ రెడ్డి, మండల ఎస్ఐ విజయ్, సర్పంచ్ శ్వేతా చంద్రబాబు, మండల పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకట నరసింహా రెడ్డి, మాజీ ఎంపీపీ తనయుడు ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, చౌదరిగూడెం ఉప సర్పంచ్ అజాహార్ అలీ, వీరన్నపేట సలీం, గాలిగూడెం మాజీ సర్పంచ్ యాదయ్య, జిల్లేడు ఎల్లేష్, సత్తయ్య, లక్ష్మీకాంత్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు సోనీశ్రీ, రవీందర్, షీలా, ఎరువుల దుకాణాల యజమానులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలి




**అంబర్పేట్ జూన్ 23 (జనం సాక్షి) :** ప్రపంచ మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా నిరోధక దినోత్సవాన్ని పురస్కరించుకొని అంబర్పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎం.సి. ఎచ్ గ్రౌండ్ లో నిర్వహించిన కార్యక్రమానికి అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ జై నర్సయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల, కళాశాలల, విద్యార్థులకు డ్రగ్స్ పై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్ర మాలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా యువత మత్తులో తుగకుండా చూసుకోవలసిన బాధ్యత ప్రతి తల్లిదండ్రుల పైన సమాజం పైన ఉందన్నారు. విద్యార్థులు, యువత తమ కర్తవ్యాన్ని మరచి మత్తులో జీవనం సాగిస్తున్నారని, ఇది చాలా విచారకరమైన విషయమని తెలిపారు . ఏ దేశం అభివృద్ధి అయినా ఆ దేశం యొక్క యువత మరియు యువ మేధావుల పై ఆధారపడి ఉంటుందని, అలాంటి యువత పెడదారిన పడితే దేశం ఏగతిన బాగుపడుతుందని అన్నారు. విద్యార్థులు తన ముందును కర్తవ్యాన్ని నిర్వహించి భవిష్యత్తులో వారు గొప్ప గొప్ప చదువులు చదివి కొత్త ఆవిష్కరణలు చేస్తూ మన భారతదేశం కీర్తిని ప్రపంచ స్థాయిలో మారుమోగేలా చూడాలని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులకు, యువతకు మత్తు పదార్థాలపై అవగాహన దాని వల్ల కలిగే అనర్థాల గురించి వివరంగా తెలియజేయాలని ఈ డ్రగ్స్ మహమ్మారి అనేక కుటుంబాలను వీధిన పడ్డాయి. యువకులు మత్తులో మరో ప్రపంచంలో తేలాడుతూ కనీస మానవ విలువలను మరచి కాలయమునిలా మారుతున్నారు. ఈ డ్రగ్స్ వల్ల మానసికంగా, ఆర్థికంగా, సామాజికంగా నష్టపోవాల్సిందేనని అన్నారు. ఈ డ్రిక్స్ వ్యసనాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవనాన్ని కొనసాగించాలని, ఇప్పటికే అలవాటు పడినవారు తమ అలవాటును దూరంగా ఉంచుకొని యోగ,ఎక్సర్సైజ్ లాంటివి చేయాలని డ్రగ్స్ రహిత జీవన విధానాన్ని అవలంబించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ హౌస్ ఆఫీసర్ టీ. కిరణ్ కుమార్ మరియు సబ్ ఇన్స్పెక్టర్ ఐ. తరుణ్ కుమార్, ప్రజలు మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# పోలీసు శాఖ ప్రతిష్టను పెంపొందించే విధంగా విధులు నిర్వహించాలి



**తాండూరు జూన్ 23(జనంసాక్షి) :** పోలీసు శాఖ ప్రతిష్టను పెంపొందించే విధంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా పేర్కొన్నారు.వార్షిక తనిఖీలలో భాగంగా వికారాబాద్ జిల్లా పోలీసు అధికారి స్నేహ మెహ్రా, తాండూర్ రూరల్ సర్కిల్ కార్యాలయం మరియు తాండూర్ డీఎస్పీ కార్యాలయాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ ముందుగా కార్యాలయ ప్రాంగణాన్ని పరిశీలించి, కార్యాలయాల పరిశుభ్రత మరియు నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం సర్కిల్ మరియు సబ్-డివిజన్ కార్యాలయాలలో నిర్వహిస్తున్న వివిధ రికార్డులు, కేసు ఫైళ్లు, పరిపాలనా పత్రాలు, స్టేషన్ వారీ రిజిస్టర్లు మరియు ఇతర అధికారిక రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. రికార్డులను మరింత సమర్థవంతంగా మరియు పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతిని సమీక్షించి, దర్యాప్తులను వేగవంతం చేసి వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు.తనిఖీ సందర్భంగా సిబ్బంది టర్నౌట్‌ను కూడా పరిశీలించిన ఎస్పీ , అధికారులు మరియు సిబ్బంది క్రమశిక్షణతో, చక్కటి టర్నౌట్‌తో విధులు నిర్వహిస్తున్నందుకు అభినందించారు. పోలీసు శాఖ ప్రతిష్టను పెంపొందించే విధంగా వృత్తి నైపుణ్యం, క్రమశిక్షణ మరియు ప్రజాసేవా దృక్పథంతో విధులు నిర్వహించాలని అందరికీ సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయడానికి అమలు చేస్తున్న వి.పి.ఓ (విలేజ్ పోలీస్ ఆఫీసర్) వ్యవస్థను మరింత ప్రభావవంతంగా రూపొందించనున్నట్లు ఎస్పీ తెలిపారు. గ్రామ స్థాయిలో సమాచార సేకరణ, నేర నియంత్రణ, ప్రజా సమస్యల పరిష్కారం మరియు పోలీసు-ప్రజల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం లో వి.పి.ఓ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.అదేవిధంగా సురక్ష మిత్ర కార్యక్రమం ద్వారా ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రోడ్డు భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ, మాదకద్రవ్యాల నిర్మూలన, మహిళలు మరియు చిన్నారుల రక్షణ, సైబర్ నేరాల పట్ల అప్రమత్తత వంటి అంశాలపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, చట్ట పరిధిలో త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఎస్పీ గారు ఆదేశించారు. పోలీసు సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలని, ప్రతి ఫిర్యాదుదారునితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తాండూర్ డీఎస్పీ నర్సింగ్ యాదయ్య, తాండూర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఎస్ఐలు, సిబ్బంది మరియు ఇతరులు పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 12 ఏళ్ల సుపరిపాలన

## విజయోత్సవాల అభివృద్ధి ప్రదర్శన



**హయత్ నగర్, జూన్ 23 (జనం సాక్షి) :** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం విజయవంతంగా పూర్తి చేసుకున్న 12 సంవత్సరాల సుపరిపాలన విజయోత్సవాల సందర్భంగా రంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఎల్‌బీ నగర్ రింగ్ రోడ్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించే ఉద్దేశ్యంతో ప్రత్యేక అభివృద్ధి ప్రదర్శన (ఎగ్జిబిషన్) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నరసింహ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కన్మంత్ శ్రీదేవి రెడ్డి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కేసీ రెడ్డి పద్మా రెడ్డి లు హాజరయ్యారు.

ఈ సందర్భంగా గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో గత 12 సంవత్సరాల్లో దేశం అన్ని రంగాల్లో విశేష పురోగతి సాధించిందన్నారు. పేదల సంక్షేమం, మహిళా సాధికారత, మౌలిక వసతుల అభివృద్ధి, డిజిటల్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ వంటి పథకాల ద్వారా దేశం అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేసి, వాటి ద్వారా కలిగిన ప్రయోజనాలను వివరించడం ప్రతి కార్యకర్త బాధ్యత అని అన్నారు. భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రగామి దేశంగా తీర్చిదిద్దే లక్ష్యంతో మోదీ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శులు బోల్గాం యశ్పాల్ గౌడ్, బండారి భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు రుద్రారం శంకర్, జిల్లా ఉపాధ్యక్షురాలు నందికొండ గీతారెడ్డి, జిల్లా కార్యదర్శులు నరేష్ యాదవ్, నూతి శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ రంగ నరసింహ గుప్తా, డివిజన్ అధ్యక్షులు గుండె కిరణ్ కుమార్, మునగల హరీష్ రెడ్డి, విష్ణువర్ధన్ రావు, గంగాని శ్రీనివాస్, జయప్రకాశ్, కల్లెం రవీందర్ రెడ్డి, పంగ శ్రీకాంత్, వివిధ మోర్చాల రాష్ట్ర పదాధికారులు, రాష్ట్ర, జిల్లా సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చిన్నారుల విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలి

## జన్మదిన వేడుకను సేవా కార్యక్రమంగా మార్చిన అత్తెల్లి శ్రీనాథ్ రెడ్డి



**చేవెళ్ల, జూన్ 23 (జనంసాక్షి)** చిన్నారుల భవిష్యత్తు బలోపేతానికి బాలబడి కేంద్రాలు కీలక భూమిక పోషిస్తాయని చేవెళ్లకు చెందిన సామాజిక కార్యకర్త అత్తెల్లి మౌనికశ్రీనాథ్ రెడ్డి అన్నారు. తన కుమార్తె వీహరెడ్డి జన్మదినం సందర్భంగా మంగళవారం చేవెళ్లలోని బాలబడి (4వ కేంద్రం) చిన్నారులకు బ్యాగులు, పలకలు, బలపాలు తదితర విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. అలాగే గర్భిణీలు, బాలింతలు, తల్లులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పిల్లలు ఆనందంగా బాలబడికి హాజరుకావాలనే ఉద్దేశంతో ఈ సామగ్రిని అందజేస్తున్నామని తెలిపారు. జన్మదినాన్ని సమాజానికి ఉపయోగపడే కార్యక్రమంతో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలు, తల్లులకు నాణ్యమైన పోషకాహారం అందించడంతో పాటు విద్యాబోధనను మరింత మెరుగుపరచాలని సిబ్బందిని కోరారు. భవిష్యత్తులోనూ పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి తమవంతు సహకారం కొనసాగుతుందని వెల్లడించారు. అనంతరం అంగన్వాడీ టీచర్ భారతి ..శ్రీనాథ్ రెడ్డిని అభినందించి వీహ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు సేవాభావంతో ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి చిన్నారుల సంక్షేమానికి తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీనాథ్ రెడ్డి కుటుంబ సభ్యులు భవానిజగన్నాథ్ రెడ్డి, పూర్వి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సీనియర్ నేత వెంకటస్వామికి మృతి

## నివాళులర్పించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య

**చేవెళ్ల, జూన్ 23 (జనంసాక్షి)** కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు పడాల వెంకట్ స్వామి మరణించడంతో స్థానిక స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య వారి పార్థివ దేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా కాలే యాదయ్య మాట్లాడుతూ.. పడాల వెంకట్ స్వామి పార్టీ అభివృద్ధికి, ప్రజా సేవకు చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. వారి మరణం పార్టీకి, ప్రజలకు తీరని లోటని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే తో పాటు చేవెళ్ల సొసైటీ చైర్మన్ లు దేవర్ వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు బండారు ఆగి రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ లు సురేందర్ రెడ్డి, పెంటయ్య గౌడ్, నాయకులు మధుసూధన్ గుప్తా, టేకులపల్లి శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు, చేవెళ్ల నియోజక వర్గం పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# ఏబివిపి చేవెళ్ల పరిధిలోనీ పాఠశాలల బంద్ విజయవంతం

## విద్యారంగ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి



చేవెళ్ల, జూన్ 23 (జనంసాక్షి) విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడే విధానాలను వెంటనే ఉపసంహరించుకోవాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ హెచ్చరించింది. విద్యార్థుల సమస్యలు పరిష్కరించే వరకు ఎబివిపి పోరాటం మరింత ఉధృతంగా కొనసాగుతుందని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుర్వ మహిపాల్ అన్నారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబివిపి) రాష్ట్రవ్యాప్త పాఠశాలల బంద్ పిలుపు మేరకు ఈరోజు చేవెళ్ల శాఖ పరిధిలో ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలు విజయవంతంగా బంద్ నిర్వహించబడ్డాయి. విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ బంద్‌కు పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుర్వ మహిపాల్ మాట్లాడుతూ.. విద్యార్థుల హక్కులు నాణ్యమైన విద్య కోసం ఎబివిపి నిరంతరం పోరాటం చేస్తోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చేవెళ్ల ప్రాంతంలోని పాఠశాలలు బంద్‌కు సహకరించడం పట్ల విద్యార్థులు, తల్లిదండ్రులకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల సమస్యలు పూర్తిగా పరిష్కరించే వరకు ఎబివిపి ఆధ్వర్యంలో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి హారిక, వివేకానంద,అరవింద్, శివ శంకర్, హరికృష్ణ, జైపాల్, ప్రశాంత్, శ్రీకాంత్, కిరణ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల కాంగ్రెస్ సీనియర్ నేత పడాల వెంకటస్వామి మృతి

## పరామర్శించిన ప్రభుత్వ విప్ డా.పట్నం మహేందర్ రెడ్డి



చేవెళ్ల, జూన్ 23 (జనంసాక్షి) అనారోగ్యం తో మృతి చెందిన మాజీ రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షుడు, చేవెళ్ల సీనియర్ నేత పడాల వెంకటస్వామి కుటుంబాన్ని పరామర్శించిన శాసన మండలి ప్రభుత్వం చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి. వెంకటస్వామి మరణ వార్త తెలిసిన వెంటనే చేవెళ్ల మండలం ముడిమ్యాల గ్రామానికి వెళ్లి ఆయన పార్థివ దేహం పై పుష్ప గుచ్చాలతో నివాళులర్పించిన మహేందర్ రెడ్డి. వెంకటస్వామి తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకొని, ఆయన కుమారులు ప్రభాకర్, శ్రీనివాస్ తదితరులను ఓదార్చి, కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు .ఆయన ఆత్మకు భగవంతుడు శాంతిని ప్రసాదించాలని ఆకాంక్షించారు. చేవెళ్ల ప్రాంతం మంచి నేతను కోల్పోయిందని మహేందర్ రెడ్డి వ్యాఖ్యానించారు. నాయకులు మల్గారి జనార్దన్ రెడ్డి, మొయినాబాద్ మాజీ జెడ్పిటిసి కాలే శ్రీకాంత్, షాబాద్ దర్శన్, రామేశ్వర్ రెడ్డి , ముడిమ్యాల సొసైటీ గోనె ప్రతాపరెడ్డి, సర్పంచ్ రాంచద్రయ్య గౌడ్ తదితరులు ఉన్నారు.

# రైతులు విత్తన మేళాను సద్వినియోగం చేసుకోవాలి

## : అలియాబాద్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ కమటం శిరీష కృష్ణారెడ్డి



**శామీర్‌పేట, జూన్ 23 (జనం సాక్షి) :** ప్రభుత్వం ప్రవేశపెట్టిన విత్తన మేళాను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అలియాబాద్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ కమటం శిరీష కృష్ణారెడ్డి ఓ ప్రకటనలో కోరారు. మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అలియాబాద్, లాల్గడి మలక్పేట్ రైతు వేదికల్లో విత్తన మేళాను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చైర్ పర్సన్ శిరీష మాట్లాడుతూ..వరిలో సన్న రకాలైన ఆర్ఎన్ఆర్, బిపిటి, హెచ్ఎంటి, జైశ్రీరామ్, తదితర రకాలు వేసుకోవాలని సూచించారు. వరి, కూరగాయలు, కందులు విత్తనాలతో పాటు నానో యూరియా, నానో డీఏపీ ఈ మేళాలో అందుబాటులో ఉంచడం జరిగిందని పేర్కొన్నారు. ఈ విత్తన మేళా ఈనెల 30వ తేదీ వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టిఏ మెంబర్ భీమిలి జైపాల్ రెడ్డి, కౌన్సిలర్ జశ్వంత్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ బిక్షపతి, ఇంచార్జ్ డిఏఓ వెంకట్రాంరెడ్డి, డిహెచ్ఎస్ఓ శ్రీధర్, ఎల్ డి ఎం శివప్రసాద్, సీడ్ కార్పొరేషన్ డిఎం అతుల్ జైన్, ఏవో రమేష్, ఏఈఓలు శ్రీనాథ్, సుధీర్, రైతులు సంజీవరెడ్డి, సుదర్శన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, హరి శంకర్ గౌడ్, వెంకట్ రాంరెడ్డి, జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వెలిజర్ల రైతు వేదికలో విత్తన మేల ప్రారంభం

- రైతులు ప్రభుత్వ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి షాద్నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్
- విత్తనమేల కార్యక్రమానికి హాజరైన ఏ డి ఏ రమాదేవి, మండల వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్



**జనంసాక్షి (ఫరూఖ్ నగర్) :** ఫరూక్‌నగర్ మండలం వెలిజర్ల రైతు వేదికలో సోమవారం విత్తన మేళా కార్యక్రమాన్ని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్ ప్రారంభించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వరి సన్న రకాలైన ఆర్ఎన్ఆర్-15048 (తెలంగాణ సోనా), కెఎన్ఎం-1638, హెచ్ఎంటీ సోనా, డబ్ల్యూజీఎల్-44, కెఎన్ఎం-7715, బీపీటీ-5204తో పాటు మొక్కజొన్న, జొన్న, పప్పు దినుసులు, నూనె గింజలు, కూరగాయల విత్తనాలను ప్రదర్శించారు. అలాగే నానో యూరియా, నానో డీఏపీ వంటి ఎరువులను కూడా రైతులకు అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా బాబర్ ఖాన్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులోకి తెచ్చిందన్నారు. జూన్ 23 నుంచి 30 వరకు రైతు వేదికల ద్వారా విత్తనాల పంపిణీ జరుగుతుందని తెలిపారు. రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలు తీసుకుని తమ ప్రాంతానికి అనుకూలమైన అధిక దిగుబడి రకాలను ఎంపిక చేసుకుని ప్రభుత్వ కల్పిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెలిజర్ల సర్పంచ్ బాబు నాయక్, కొండన్నగూడ డిప్యూటీ సర్పంచ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురేష్, కొండన్నగూడ మాజీ సర్పంచ్ శ్రీనివాస్, షాద్‌నగర్ ఏడీఏ రమాదేవి, ఫరూక్‌నగర్ మండల వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు గోవర్ధన్, స్వాతి, ప్రణీత, విత్తనాల డీలర్లు, గ్రామస్తులు మరియు రైతులు పాల్గొన్నారు.



# తాండూరు ప్రభుత్వ ఆసుపత్రి తరలింపుపై దళిత ప్రజా సంఘాల తీవ్ర ఆగ్రహం

**తాండూరు జూన్ 23(జనంసాక్షి)** తాండూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని మరియు మాతాశిశు ఆసుపత్రిని డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ నుండి డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ పరిధిలోకి మార్చడంపై సీఐటీయూ, కేవీపీస్,వ్యా.క.స, సంఘాల నాయకులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ దశాబ్దాలుగా ప్రజలకు సేవలందిస్తున్న ఈ ఆసుపత్రుల నిర్వహణలో మార్పులు తీసుకురావడం సరికాదని వారు విమర్శించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీస్) జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు.బుగ్గప్ప, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హక్కుల సమితి జిల్లా అధ్యక్షులు కొత్తూరు చంద్రయ్య, తాండూరు నియోజకవర్గ ఇన్చార్జ్ ఎండి సాదిక్ మాట్లాడుతూ ప్రస్తుతం తాండూరు ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులు, నర్సులు మరియు ఇతర వైద్య సిబ్బందిని ఎటువంటి ఇబ్బందికి గురిచేయకుండా, వారిని అక్కడే కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. కోడంగల్ మెడికల్ కాలేజీకి అవసరమైన సిబ్బంది కోసం తాండూరులోని సిబ్బందిని బదిలీ చేయడం కంటే, కోడంగల్ కాలేజీ కోసం ప్రభుత్వం అదనంగా కొత్త సిబ్బందిని నియమించాలని ఆయన సూచించారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకుని, ఆసుపత్రుల యథాతథ స్థితిని కాపాడాలని కోరారు.ఒకవేళ ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకుండా, సిబ్బందిని బదిలీ చేసే ప్రయత్నం చేస్తే, స్థానిక ప్రజలతో మరియు ప్రజా సంఘాల నాయకులతో కలిసి రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని చేపడతామని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. తాండూరు ప్రజల ఆరోగ్య ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ ఆసుపత్రుల నిర్వహణలో ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు రాజు బాలప్ప వెంకటప్ప రాములు తదితరులు ఉన్నారు.

# దిశా కమిటీ మెంబర్‌గా బంట్వారం మండలం బస్వాపూర్ గ్రామ సర్పంచ్ నియామకం



**బంటారం జూన్22(జనంసాక్షి) :** బంటారం మండలం బస్వాపూర్ గ్రామ సర్పంచ్ మంగళి స్రవంతి శివరాజ్ దిశా కమీటి మెంబర్ గా నియ మీతులయ్యారు. బంటారం మండలంలో స్వతంత్ర సర్పంచ్ గా గెలుపొందిన స్రవంతి శివరాజ్ అనంత రం బిజెపి పార్టీలో చేరారు.దిశా కమిటి మెంబర్ గా నియమితులైన స్రవంతి శిమాజ్ మాట్లాడుతు దిశా కమిటీ మెంబర్ గా నియమితులైన నేపథ్యంలో సమస్యలను పరిష్కరించి వేగవంతంగా అభివృద్ధి చేసే అవకాశం లభించిందని అన్నారు. ఈ సందర్బంగా బిజెపి పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సమీక్షించడానికి ఏర్పాటు చేసిన దిశ కమిటిలో బంటారం మండలానికి ప్రాతినిద్యం కలిపించటం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు లబ్దిదారులకు అందేలా కృషి చేయటం జరుగుతుందని తెలిపారు. ఎంజిఎన్ఆర్తి జిఎస్, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన జల్ జీవన్ మిషన్ వంటి ప్రభుత్వ పథకాలను పర్యవేక్షించి సక్రమంగా అమలు అవుతున్నాయా లేదా అన్న విషయాలను పరిశీలిస్తమని తెలిపారు.ఈ సందర్భంగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# నూతన ఎంపీడీఓగా పుష్పలత

**జిల్లేడు చౌదరిగూడ (జనంసాక్షి) :** ఇటీవల మండల ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ బదిలీ పై వేలాగా వారి స్థానంలో జనగామ సూపరిడెంట్ పుష్పలత పదోనతి పై ఇక్కడికి రావడం జరిగింది ఆమె జిల్లేడు చౌదరిగూడ ఎంపీడీఓ గా బాధ్యత చేపట్టానున్నారు.



# తాండూరు మెడికల్ కాలేజీ కోసం బీజేపీ డిమాండ్

**ఆసుపత్రి పేరు మార్పుపై ఆగ్రహం.. కొడంగల్‌కు తరలింపును వ్యతిరేకిస్తూ నేతల నిరసన**



**తాండూరు, జూన్ 23(జనంసాక్షి) :** తాండూరు పట్టణంలోని జిల్లా ఆసుపత్రి, మాతా శిశు కేంద్రాలను కొడంగల్ మెడికల్ కాలేజీలో విలీనం చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, దీనివల్ల తాండూరు అస్తిత్వం దెబ్బతింటుందని బీజేపీ పట్టణ అధ్యక్షుడు నాగారం మల్లేశం ఆరోపించారు.మంగళవారం బీజేపీ నేతల బృందంతో కలిసి జిల్లా ఆసుపత్రిని సందర్శించిన మల్లేశం మాట్లాడుతూ, కొడంగల్ మెడికల్ కాలేజీ ఓపీ పేరుతో ఇక్కడి వైద్యులు, నర్సులను బదిలీ చేస్తూ మెడికల్ కాలేజీ సిబ్బందిని నియమిస్తున్నారు. జనన, మరణ ధ్రువీకరణ పత్రాలపై కూడా కొడంగల్ పేరు నమోదు చేస్తున్నారు. ఇది తాండూరు ప్రజలను అవమానించడమే అని మండిపడ్డారు. తాండూరులో అన్ని సౌకర్యాలు ఉన్నాయని, ఇక్కడే మెడికల్ కాలేజీని ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మన వనరులను కొడంగల్‌కు తరలించడం సరికాదు. తాండూరు మెడికల్ కాలేజీ సాధన కోసం ప్రజలు, ప్రముఖులు, నాయకులంతా ఏకమై పోరాడాల్సిన సమయం వచ్చిందని పిలుపునిచ్చారు.

**ప్రధాన డిమాండ్లు..**

తాండూరులోనే మెడికల్ కాలేజీ ఉన్న వసతులను ఉపయోగించి ఇక్కడే కాలేజీ ఏర్పాటు చేయాలి,సిబ్బంది బదిలీ నిలిపివేత: స్థానిక వైద్యులు, నర్సుల ట్రాన్స్‌ఫర్లు ఆపాలి.పేరు మార్పు రద్దు.జనన, మరణ రికార్డుల్లో తాండూరు పేరునే కొనసాగించాలి. ఈ అంశంపై క్షుణ్ణంగా విచారణ జరిపి ప్రభుత్వం స్పందించాలని బీజేపీ నేతలు కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, జిల్లా కార్యదర్శి బంటారం భద్రేశ్వర్, 23వ వార్డు కౌన్సిలర్ అంతారం కిరణ్ కుమార్, సీనియర్ నాయకులు మోత్కుపల్లి చంద్రశేఖర్, పట్టణ ఉపాధ్యక్షులు దోమ కృష్ణ, చిదిరి ప్రకాష్, ప్రహ్లాద్ జాదవ్, జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు బండారు శ్రీకాంత్, పట్టణ ప్రధాన కార్యదర్శి మంతటి రాజు, ప్రభాకర్ గౌడ్, బబ్లు, సాయిలు, రాజు, భీమేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

# ఫారెస్ట్ అటవీ భూముల్లో మట్టి తవ్వకాలు

- అందినకాడికి దోచుకుంటున్న అక్రమదారులు
- పక్కదారి పడుతున్న పకృతి సంపద
- బృహత్ పల్లె పకృతి వనంలో చెట్లను
- తొలగించి మట్టి మొరం తవ్వకాలు



**బంట్వారం, జూన్ 22 (జనంసాక్షి) :** బంట్వారం మండల కేంద్రంలో యథేచ్ఛగా మొరం తవ్వకాలు, ఎలాంటి అనుమతులు లేకుండా గుట్టలు ప్రభు త్వ, అటవీ భూములను తవ్వేస్తున్నారు. ట్రాక్ట ర్లు జెసిబిల ద్వారా రేయింబవళ్లు అధికారుల కనుసైగల్లో పదవులను అడ్డు పెట్టుకోని అధికా రం ఉందని సొంత లాభాలకు మొరం తవ్వకా లను కొనసాగిస్తున్నారు. అందుకు సహకరిస్తు న్న పాలకులకు ఇచ్చిన కాడికి తీసుకోని, అవస రమైనవారికి వేల రూపాయాలకు మొరం అమ్ముకోని సోమ్ము చేసుకుంటున్నారు. ప్రభు త్వానికి ఎలాంటి లీజు, పన్ను చెల్లించకుండానే రోడ్డు కాంటక్టర్లకు, ప్లాట్లకు మట్టిని తరలిస్తున్నా రు. ఓ ప్రజా ప్రతినిధి తాను చేసిందే న్యాయం అంటూ, రోడ్డు కాంట్రాక్ట్ పనుల కోసం తన ఇష్టానుసారంగా అధికారం తన చేతులో ఉంది. నాకు ఎవ్వడు అడ్డు చెప్పేదని, ప్రభుత్వ పల్లె పకృతి వనంలో నాటిన చెట్లు తొలగించి మొరం తవ్వి, అక్రమంగా మట్టి తరలించినట్లూ విశ్వసనీయ సమాచారం. ఫారె స్టు అధికారులు మా త్రం ఒక రైతు తన పాడి ఎద్దుల అరుక కోసం కట్టెలు తీసుకుందామంటే, గోడ్డలి చేతుల్లో ఉంటే చా లు.. కేసు వెస్తామని బెదిరించిన దాఖాలాలు ఎ న్నో ఉన్నాయి. కానీ అధికారం బలం ఉన్న స ర్పంచులకు ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ భూ ముల నుంచి గుట్టలు తవ్వి పకృతి సంపదను నాశం చేసేందుకు అధికారులు సహకరిస్తూన్నా రు. మండల కేంద్రంలో ఉన్నటువంటి బడెసవు లా గుట్ట అనుకోని సర్వే నెంబర్ 360లో ఎన్ ఆర్ఎజిఎస్ గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో లక్షలు వెచించి బృహత్ పల్లె పకృతి వనంలో చెట్లను నాటడం జరిగింది. పార్కు కోసం కేటా యిం చిన రెవెన్యూ, అటవీ భూమిలో అక్కడక్క డ చెట్లను తోలగించి మరి మొరం తవ్వకాలు ను అటవీ, రెవెన్యూ శాఖ అధికారులు కనుసైగ ల్లో తవ్వకాలు జరుపుతున్నారు. మట్టి తవ్వకా లను కోనసాగిస్తున్నా అక్రమార్కు లు, స్థానిక ప్రజా ప్రతినిధుల ప్రధా న అనుచరులమని చెప్పుకుంటూ ఈ దందాను యధేచ్ఛగా కోనసాగి సంబంధిత స్తున్నట్లు పలు ఆరోపణలు వినిపిస్తు న్నాయి. మట్టి రవాణా రాత్రుల్లో జరుగుతున్నప్పటికి యంత్రంగం నిద్ర మత్తులో ఉంటుం దే తప్ప పకృతి సంపదను కాపాడేం దకు చర్యలు తీసుకోవడం లేదు. ఇప్పటికైన అ టవి భూములను కాపాడేందుకు రెవెన్యూ, అట వీ, గనులు భూగర్భ శాఖ, ఇరిగేషన్ శాఖలు సంయుక్తంగా చర్యలు చేపడితే తప్ప ఈ అక్రమా లను అడ్డుకట్ట వేయడం సులువు కాదు. సంబం ధిత శాఖ నిద్రమత్తు వీడి అక్రమార్కుల నుండి పకృతి సంపద ను కాపడాల్సిన బాధ్యత అధికా రులదేనని ప్రజలు అవేదన వ్యక్తం చేస్తున్నారు.

**తహసీల్దార్ విజయ్ కూమార్ వివరణ**

అక్రమ మొరం మట్టి తరలిస్తున్నట్లు తమ దృష్టికి రాలేదని, వస్తే చర్యలు తీసుకోవడంతో పాటుగా సంబంధిత అధికారులకు, మైనింగ్ అధికారుల కు నివేదిక పంపించి చట్టపరమైన చర్యలు తీసు కోవడం జరుగుతందని స్థానిక తహసీల్దార్ విజయ్ కూమార్ పేర్కోన్నారు.

# ఇంకుడు గుంతల నిర్మాణాన్ని వేగవంతం చేయండి

## ఎండీపీఓ రాధారాణి

**యాచారం, జూన్ 23(జనంసాక్షి)** మండల పరిధిలోని తూలేఖుర్ద్ గ్రామ పంచాయతీలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను యాచారం ఎంపీడీఓ రాధారాణి, పంచాయతీ రాజ్ ఏఈ సూర్యవంశీ మంగళవారం కలిసి సంయుక్తంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని కమ్యూనిటీ సోక్ పిట్స్ (ఇంకుడు గుంతలు), స్థానిక నర్సరీతో పాటు పంచాయతీ రికార్డులను వారు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ.. మండల పరిధిలోని నల్లవెల్లిలో రెండు, మాల్ లో మూడు, కొత్తపల్లిలో ఒకటి చొప్పున మొత్తం 6 కమ్యూనిటీ సోక్ పిట్ల నిర్మాణాలు విజయవంతంగా పూర్తి అయ్యాయని వెల్లడించారు. వీటికి సంబంధించిన నిధులను సైతం ఇప్పటికే ఆయా పంచాయతీల అధికారిక ఖాతాల్లో జమ చేసినట్లు వారు స్పష్టం చేశారు. ప్రస్తుతం తూలేఖుర్ద్ లో రెండు, తాడిపర్తిలో రెండు సోక్ పిట్లు నిర్మాణ దశలో ఉన్నాయని పేర్కొంటూ.. ప్రగతిలో ఉన్న ఈ నాలుగు పనులను తక్షణమే పూర్తి చేయాలని సంబంధిత పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు.



# దుండిగల్ డబుల్ బెడ్ రూమ్ నివాసాలలో డ్రైనేజ్ మురుగు సమస్య పరిష్కరించాలి



**నిజాంపేట్ జూన్ 23 (జనంసాక్షి) :** కుతుబుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ సర్కిల్ 59 పరిధిలోని దుండిగల్ డబుల్ బెడ్ రూమ్ నివాసాలలో డ్రైనేజీ సమస్య తో స్థానిక ప్రజలందరూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దుర్గంధంతో దుర్వాసనతో ప్రజలు నివాసాలలో ఉండలేని పరిస్థితులు నెలకొంటున్నాయని మున్సిపల్ అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని సిపిఎం. దుండిగల్ మండల కన్వీనర్ బొడిగె లింగస్వామి తెలిపారు. ఈ మేరకు మంగళవారం దుండిగల్ డిప్యూటీ కమిషనర్ కు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కన్వీనర్ లింగస్వామి మాట్లాడుతూ దుండిగల్ డబల్ బెడ్ రూమ్ లో డ్రైనేజీ పైపులు నిండిపోయి రోడ్లమీద డ్రైనేజీ నీళ్లు ప్రవహిస్తున్నాయని తెలిపారు దుర్వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు ప్రజలు నడిచే రోడ్లమీద డ్రైనేజీ నీళ్లు పొంగిపొర్లుతున్నాయని దీనివలన ప్రజలు ముక్కు మూసుకొని నడుస్తున్నారని అన్నారు ఈ డ్రైనేజీ వాటర్ సమస్యతో అక్కడ నివాసం ఉండే ప్రజలకు ప్రాణాంతకమైన అనారోగ్యమైన సమస్యలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు తక్షణమే డ్రైనేజీ సమస్యను పరిష్కారం చేయాలని డిప్యూటీ కమిషనర్ ని కోరారు అదేవిధంగా విపరీతమైన దోమల వలన ప్రజలు రాత్రిపూట నిద్రపోయే పరిస్థితి లేదని తెలిపారు తక్షణమే దోమల పొగ దుండిగల్ డబల్ బెడ్ రూమ్ లో దోమల బెడద లేకుండా ఫాగింగ్ కొట్టించాలని కోరారు. అదేవిధంగా పారిశుద్ధ్యం చాలా అధ్వానంగా ఉందని తెలిపారు ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోయిందని తెలిపారు. తక్షణమే పారిశుధ్యాన్ని పారిశుద్ధ్య కార్మికులచే శుభ్రం చేయించాలని డిమాండ్ చేశారు దుండిగల్ డబుల్ బెడ్ రూమ్ లో ఉన్న సమస్యలు పరిష్కారం చేయకుంటే భవిష్యత్తులో అక్కడ ప్రజల్ని సమీకరించి పెద్ద పోరాటాలను నిర్వహిస్తామని తెలిపారు ఈ సమస్యలపై డిప్యూటీ కమిషనర్ స్పందిస్తూ తను స్వయంగా దుండిగల్ డబుల్ బెడ్ రూమ్స్ లో పర్యటన చేసి తన పరిధిలో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కారం చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు అంజయ్య. దివ్య. జ్యోతి. అన్నపూర్ణ. నరేష్. మహేష్. నితీష్. సత్యం. విజయ్. వినోద్ తదితరులు పాల్గొన్నారు

## కేపీహెచ్‌బీ మెట్రో స్టేషన్ కింద పోలీస్ అవుట్‌పోస్ట్ ప్రారంభం




**కూకట్‌పల్లి జూన్ 23(జనంసాక్షి) :** కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కేపీహెచ్‌బీ మెట్రో స్టేషన్ కింద నూతనంగా ఏర్పాటు చేసిన పోలీస్ అవుట్‌పోస్ట్‌ను కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్ ప్రారంభించారు. జాతీయ రహదారిపై పెరుగుతున్న రద్దీ, ఇటీవల అందిన ఫిర్యాదులను దృష్టిలో ఉంచుకుని ఈ అవుట్‌పోస్ట్‌ను ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఇక్కడ ఎనిమిది మంది పోలీసు సిబ్బంది 24 గంటల పాటు అందుబాటులో ఉంటారని, ప్రజలు ఏవైనా సమస్యలు లేదా ఫిర్యాదులతో నేరుగా సంప్రదించవచ్చని పేర్కొన్నారు. రద్దీ ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించేందుకు ఈ అవుట్‌పోస్ట్ ఉపయోగపడుతుందని డీసీపీ తెలిపారు.

# కేజీబీవీ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం తనిఖీ

### విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి
### మండల ప్రత్యేక అధికారి రాజరత్నం



**నవాబుపేట్ జూన్ 23( జనం సాక్షి) :** నవాబుపేట్ మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలకు మంగళవారంమండలప్రత్యేక అధికారి రాజరత్నం, మండల అభివృద్ధి అధికారి అనురాధ, డిప్యూటీ తాసిల్దార్ నవీన్ కుమార్ రెడ్డి వెళ్లి పాఠశాలలో మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. పాఠశాలల్లోని విద్యార్థులతో ప్రత్యేక అధికారి మాట్లాడుతూ ప్రతిరోజు మధ్యాహ్న భోజనం ఎలా ఉంటుంది ఏమేమి కూరగాయలు పండిస్తున్నారు. ఫుడ్డు బాగుందా అని విద్యార్థులతో మాట్లాడినారు. అధికారి అడిగిన సమాచారం మేరకు విద్యార్థులుప్రతిరోజు కూరగాయలు,సాంబార్, మజ్జిగ, వారంలో రెండు రోజులు నాన్వెజ్ ఉంటుందని కానీ అన్నము మాత్రం ఒకటే ఇలా ఉంటుంది అప్పుడప్పుడు అని విద్యార్థులు తెలిపారు. విద్యార్థులు తెలిపిన సమాచారం మేరకు ఉపాధ్యాయులను జరిగిన సంఘటనపై విచారణ కోరగా ఉపాధ్యాయులు సార్ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతిరోజు కూరగాయలు సాంబరు పప్పు పెరుగు మధ్యాహ్నము పండ్లు పంపిణీ చేస్తున్నామని ఉపాధ్యాయులు తెలిపారు. స్టోర్ రూమ్ కి వెళ్లి బియ్యము పప్పు ధాన్యాలను పరిశీలించారు. మండల ఎంపీడీవో అధికారి రాధిక మాట్లాడుతూ ఆడుకోడానికి ఆటో స్థలం ఉంది గాని వాటిలో ఆడుకోవడానికి స్థలంలో రాళ్లు రప్పలు ఉన్నాయి వాటిని మట్టి పొడిచే విధంగా ప్రయత్నం చేయాలని అధికారికి ఎంపీడీవో సమాచారం ఇచ్చారు. మండల రెవెన్యూ అధికారులు పరంగా నవాబుపేట మండలంలోని మైనింగ్ అధికారులతో మాట్లాడి ఈ యొక్క మట్టిని పోసి ఆటో స్థలాన్ని ఆడుకునే విధంగా చేయాలని డిప్యూటీ తాసిల్దారుని అధికారులు కోరినారు. వెంటనే డిప్యూటీ తాసిల్దార్ నవీన్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు తమ వంతు శాసక్తుల విశేష విధంగా మీరిచ్చిన సమాచారాన్ని భయ్యా అధికారుల వరకు చేరే విధంగా ప్రయత్నం చేసి ఈ యొక్క అటస్థలాన్ని ఆడుకునే విధంగా మంచిగా చేసి ప్రయత్నం చేస్తామని ఆయన అన్నారు. విద్యార్థులకు పాఠశాలలో ఉన్న రూమ్స్ చెరిపోవడం లేదు విద్యార్థులు ఒక్కొక్క క్రాస్కు 40 మంది విద్యార్థులు ఉండే రూమ్స్ ఉన్నాయి కానీ ఇప్పుడు ఒక్కొక్క క్లాస్కు 50 నుండి 60 మంది అడ్మిషన్ అయినారు వాటికి ఉండడానికి పండడానికి చాలా ఇబ్బందులు ఉన్నాయి వాటిని వెంటనే పైన ఉన్న స్థలంలో రూమ్స్ జన్మించినట్లు అయితే విద్యార్థులకు ఇబ్బందులు సాలు అవుతాయని ఉపాధ్యాయులు అధికారులను కోరుచున్నారు.



## డా. శ్యాం ప్రసాద్ ముఖర్జీ గొప్ప జాతీయవాది, విద్యా వేత్త

### మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

**ముషీరాబాద్, జూన్ 23 (జనంసాక్షి) :** దేశవ్యాప్తంగా అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించి, తన ప్రాణాలు అర్పించిన గొప్ప జాతీయ వాది, విద్యావేత్త డా శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కొనియాడారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్, రాంనగర్ లోని ఆయన నివాసంలో జన సంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ జాతీయ సమైక్యత సమగ్రతల కోసం కట్టుబడి ఉన్న శ్యాంప్రసాద్ ముఖర్జీ అహర్నిశలు కృషి చేశారన్నారు. కాశ్మీర్ కు ప్రత్యేక రాజ్యాంగం ప్రత్యేక ప్రధాని ఉండరాదని ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలు, రెండు జెండాలు ఉండవని నినదించి, కాశ్మీర్ విలీనం కోసం ఆందోళనలు నిర్వహించారన్నారు. నేటితరం ఆయన సేవలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఆయన ఈ త్యాగ (బలిదాన్ ) ఫలితంగానే భవిష్యత్తులో జమ్ము కాశ్మీర్ కు ప్రత్యేక ప్రతి పదికను కల్పించే ఆర్టికల్ 370 రద్దు చేసిన ప్రధాని నరేంద్ర మోదీ కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కైలాస్ నాగేష్, ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు కమ్యూనిటీ హాల్.. విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలు

### అంబేద్కర్‌నగర్ విద్యార్థులను ఉప్పల్ ప్రభుత్వ పాఠశాలకు తరలించాలని కలెక్టర్‌కు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి విజ్ఞప్తి

**ఉప్పల్, జూన్ 23 (జనం సాక్షి):** చిల్కానగర్ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ కాలనీలో ప్రజలకు మెరుగైన సామాజిక వసతులు కల్పించడంతో పాటు విద్యార్థుల విద్యాభ్యాసానికి ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. స్థానిక ప్రజల ఎన్నో ఏళ్ల డిమాండ్ మేరకు అంబేద్కర్ నగర్‌లో నూతన కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయగా, ఇటీవల ఎమ్మెల్యే నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. గత అనేక సంవత్సరాలుగా అంబేద్కర్ నగర్ కమ్యూనిటీ హాల్‌లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్నారు. అయితే స్థానిక ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నూతన కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో, విద్యార్థుల చదువులకు ఎలాంటి ఆటంకం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వారిని సమీపంలోని ఉప్పల్ ప్రభుత్వ పాఠశాలకు తరలించి విద్యను నిరంతరాయంగా కొనసాగించేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ నేపథ్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, చిల్కానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్‌తో కలిసి మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరిని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. కమ్యూనిటీ హాల్‌లో ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులను ఉప్పల్ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి వారికి అవసరమైన అన్ని విద్యా సౌకర్యాలు కల్పించేలా చర్యలు చేపట్టాలని కోరారు.





## మేడిపల్లి నూతన సీఐ జలందర్ రెడ్డికి కాంగ్రెస్ నాయకుల ఘన సన్మానం

**బోడుప్పల్-జనంసాక్షి :** మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మేడిపల్లి పోలీస్ స్టేషన్ నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన జలందర్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపారు. మేడ్చల్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దర్గా దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మేడిపల్లి,పీర్జాదిగూడ డివిజన్లకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో సీఐని కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు శాఖ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను వేగంగా పరిష్కరించే విధంగా సీఐ జలందర్ రెడ్డి సేవలు అందించాలని ఆకాంక్షించారు. మేడిపల్లి ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ట్రాఫిక్, నేర నియంత్రణ, ప్రజా భద్రత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాటపాక కుమార్,వీరమల్ల సత్యనారాయణ, శ్రీను నాయక్,నాగరాజు,కాటపాక భరత్‌తో పాటు పలువురు స్థానిక కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యా సేవలకు గుర్తింపుగా నిరంజన్‌కు ఘన వీడ్కోలు



**రాజేంద్రనగర్,జూలై23(జనంసాక్షి) :** మణికొండ జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల మాజీ విద్యాధికారి నిరంజన్ పదవీ విరమణ వీడ్కోలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి, తలారి మల్లేశ్, రామకృష్ణారెడ్డి, కోట వేణుగౌడ్, అంజన్ కుమార్ గౌడ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిరంజన్ విద్యా అభివృద్ధికి చేసిన సేవలను అతిథులు ప్రశంసించారు. అనంతరం ఆయనను శాలువాలతో సన్మానించి స్మారక చిహ్నాలు అందజేసి ఘనంగా వీడ్కోలు పలికారు.

## యాచారం రైతు వేదికలో ఘనంగా విత్తన మేళా



**యాచారం, జూన్ 23(జనం సాక్షి ) :** యాచారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం విత్తన మేళా కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ నెల 23వ తేదీ నుండి 30వ తేదీ వరకు రైతు వేదికల ద్వారా రైతులకు విత్తనాలను అందుబాటులో ఉంచనున్నారు. ఈ మేళాలో రైతులకు అవసరమైన వివిధ రకాల పంట విత్తనాలను ప్రదర్శనకు ఉంచారు. ముఖ్యంగా వరి సన్న రకాలైన తెలంగాణ సోనా, హెచ్.ఎమ్.టి సోనా, జై శ్రీరామ్ వంటి వివిధ రకాల వరి వంగడాలతో పాటు మొక్కజొన్న, జొన్న, పప్పు దినుసులు, నూనె గింజలు మరియు కూరగాయల విత్తనాలను సిద్ధం చేశారు. వీటితో పాటు ఆధునిక వ్యవసాయానికి ఉపయోగపడే నానో యూరియా, నానో డి.ఎ.పి వంటి ద్రవ ఎరువులను కూడా రైతుల కొనుగోలు కోసం అందుబాటులో ఉంచారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ గులాం అక్బర్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు టి. రాజేందర్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, మండల వ్యవసాయ విస్తరణ అధికారులు, విత్తన వ్యాపారులు పెద్ద సంఖ్యలో స్థానిక రైతులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఘనంగా డా.శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన దివస్

**రాజేంద్రనగర్, జూన్23 (జనంసాక్షి) :** డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను ప్రతి కార్యకర్త ఆదర్శంగా తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బలిదాన దివస్ సందర్భంగా శ్రీరాంనగర్ డివిజన్‌లో డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన దివస్‌ను నిర్వహించి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పాండు యాదవ్, అడికె జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు. రాజేంద్రనగర్ డివిజన్‌లో డివిజన్ అధ్యక్షుడు పసుపుల సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బుద్వేల్‌లో కార్యక్రమం నిర్వహించారు. ఇందులో గోల్కొండ ఇన్‌చార్జ్ శ్రీధర్, జిల్లా కార్యదర్శి మల్లేష్ యాదవ్, కోరని సదానంద్, సోల్కర్ రెడ్డి, పి. వాసు, రాఘవేంద్ర చారి, రాజశేఖర్ రెడ్డి, రజనీకాంత్ గుప్తా, సురేందర్, సరిత రెడ్డి, రాజ్‌కుమార్ యాదవ్, కవిత, రాకేష్ గౌడ్, పద్మావతి, వేణు పాల్గొన్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో కాటేదాన్ ఎక్స్‌రోడ్ వద్ద డివిజన్ అధ్యక్షుడు సూరెడ్డి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో బలిదాన దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో అడికే రాజు, వెంకట్ రమణ గుప్తా, అడికే మహేందర్, బల్ల శ్రీనివాస్ యాదవ్, గూడూరి అంజి, కొండల, సురేష్ యాదవ్, వల్లూరి నిఖిల్, సత్యనారాయణ, రాజు, బాబూజీ, యువమోర్చా సభ్యులు పాల్గొన్నారు. మణికొండ డివిజన్‌లో బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు టి.



అంజన్ కుమార్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు బి. రవికాంత్ రెడ్డి, చిలుకూరి బీరప్ప, ముంద్రా నాగేష్, జొన్నాడ సిద్ధప్ప, జొన్నాడ లక్ష్మి, మాజీ కౌన్సిలర్ వందన, మహిళా మోర్చా నాయకులు పాల్గొన్నారు. అత్తాపూర్ డివిజన్‌లో హైదర్‌గూడ చౌరస్తాలో డివిజన్ అధ్యక్షుడు సులిగే వెంకటేష్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఇందులో పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, కొమురయ్య, బోస్‌పల్లి ప్రతాప్, గడ్డం సుధాకర్, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## డా.తులసి రమణాచార్యులకు ఘన సన్మానం

**మల్కాజిగిరి (జనంసాక్షి) :** తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ తెలంగాణ ప్రజా కళ 99 రోజుల సాంస్కృతిక మహోత్సవంలో భాగంగా రవీంద్ర భారతి పాల్కురికి సోమన్న వేదికపై కవి మడత భాస్కర్ ఆధ్వర్యంలో కవి సమ్మేళనం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా మల్కాజిగిరి ప్రాంతానికి చెందిన కవి రచయిత అర్చకులు డా తులసి వెంకట రమణా చార్యులు కవి సమ్మేళనం లో పాల్గొని కవితా గానం చేసి సాహితీ ప్రియులను ఆకట్టుకున్నారు,భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డా ఏనుగు నరసింహ రెడ్డి ఐఏఎస్ చేతుల మీదుగా డా తులసి వెంకట రమణా చార్యులుకు ప్రశంసా పత్రం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు పి నరసింహులు , అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ డా పి విజయ్ కుమార్,సలహాదారులు పల్లె నరసింహ ,దినకర్ల కవులు రచయితలు సాహితీ వేత్తలు పాల్గొన్నారు.



## తాండూరులో పాఠశాలల బంద్ విజయవంతం

### ఏబీవీపీ తాండూరు నగర శాఖ

**తాండూరు, జూన్ 23(జనంసాక్షి)** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) రాష్ట్ర శాఖ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన పాఠశాలల బంద్ విజయవంతమైందని, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ నియంత్రణ, విద్యా రంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం ఈ బంద్ నిర్వహించడం జరిగిందని ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అజయ్ కుమార్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అజయ్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సమయంలో విద్యకు ప్రాధాన్యత ఇస్తామని ప్రకటించిన ప్పటికీ, ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలు తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నాయని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పటికీ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత, ఉపాధ్యాయుల ఖాళీలు, యూనిఫాంలు మరియు పాఠ్యపుస్తకాల పంపిణీలో జాప్యం వంటి సమస్యలు కొనసాగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోని 27 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 23 వేల పాఠశాలలను మూసి వేస్తామన్న ప్రకటనను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిర్ణయం గ్రామీణ, ఆదివాసీ, గిరిజన, దళిత మరియు బలహీన వర్గాల విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నియంత్రణ చర్యలు తీసుకోవడంలో విఫలమైందన్నారు. ఫీజుల నియంత్రణ చట్టం తీసుకొస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని, విద్యాహక్కు చట్టం ప్రకారం పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత సీట్ల కేటాయింపును కచ్చితంగా అమలు చేయాలని కోరారు. ఎబివిపి ప్రధాన డిమాండ్లు.... 27 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 23 వేల పాఠశాలలను మూసివేస్తామన్న ప్రకటనను వెంటనే ఉపసంహరించుకోవాలి. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టి ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి. విద్యాహక్కు చట్టం ప్రకారం 25 శాతం ఉచిత సీట్ల కేటాయింపును పకడ్బందీగా అమలు చేయాలి. ఖాళీగా ఉన్న ఎంఈఓ, డిఈఓ, టీచింగ్ మరియు నాన్-టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి, యూనిఫాంలు మరియు పాఠ్యపుస్తకాలను వెంటనే అందించాలి. గురుకుల పాఠశాలలకు పక్కా భవనాలు నిర్మించి, నాణ్యమైన భోజనం అందించాలి. జాతీయ విద్యా విధానం (ఎన్.ఈ.పి-2020) అమలు చేయాలి. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని తక్షణమే అమలు చేయాలి. ప్రైవేట్ పాఠశాలల ఆధ్వర్యంలో పుస్తకాలు, యూనిఫాంల విక్రయాలను నిషేధించాలి. ప్రభుత్వం విద్యా రంగ సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి మరింత ఉధృతంగా ఉద్యమాలు చేపడతామని ఏబీవీపీ హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో ఎబివిపి ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, నాయకులు మారుతి, జాఫర్, మహేందర్, మహేష్, నారాయణ, గౌతమ్, శ్రీనివాస్, చంద్రకాంత్, శ్రీకర్, శివకుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత దంత వైద్య శిబిరాన్ని గ్రామస్తులందరూ సద్వినియోగం చేసుకోవాలి

### టేకులపల్లి గ్రామ సర్పంచ్ బండా విష్ణువర్ధన్ రెడ్డి




**మోమిన్ పేట జూన్ 23 ( జనం సాక్షి) :** ఉచిత దంత శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని సర్పంచ్ బండ విష్ణువర్ధన్ లోని పేర్కొన్నారు. మంగళవారం నాడు మోమిన్ పేట్ మండల పరిధిలోని టేకులపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో ఎమ్ ఎన్ ఆర్ ప్రైవేటు ఆసుపత్రి సంగారెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ చే ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దంత సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామ ప్రజలకు సూచించారు. ప్రజలు ఉదయం నుండి సాయంత్రం వరకు దంత సమస్యలున్న ప్రతి ఒక్కరిని ఉచితంగా దంతాలను పరీక్షింస్తారని అన్నారు. వైద్యఈ శిబిరాల్లో సాధారణంగా ఉచిత దంత పరీక్షలు, క్లీనింగ్, మరియు ప్రాథమిక చికిత్సలు అందిస్తారని అన్నారు. ప్రముఖ డెంటల్ క్లినిక్స్‌ను సంప్రదించి, రాబోయే రోజుల్లో ఏవైనా ఉచిత డెంటల్ క్యాంపులు మరిన్ని నిర్వహిస్తున్నాము అని అన్నారు. దంత సమస్యలున్న వారు దంతక్షయం, చిగుళ్ల సమస్యలు, పుప్పిరి పండ్లు. పంటి నొప్పి ప్రతి సమస్యలను పరిష్కరించి వారికి అవసరమైన మందులు, ట్యాబ్లు. బ్రష్లు అందించరాని అన్నారు. పెద్దవారు 37 మంది. విద్యార్థులు 30 మంది మొత్తం 97 మంది తంతా సమస్యలు ఉన్నవారు వచ్చారని వారికి నాణ్యమైన వైద్య సేవలు, పరీక్షలు అందించి వారికి సరియైన అవగాహన కల్పించనారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అస్లాం. కార్యదర్శి మాదవి.ఎమ్మెన్నార్ డాక్టర్ జోసెఫ్ రాయ్. డాక్టర్.సఫ్రా ఫాతిమా. మాజీ ఉపసర్పంచ్లు. పాషా.రాయిస్.కారోబార్. నర్సిములు.గ్రామస్తులు ఖాదిర్. మోహన్ రెడ్డి. మాణిక్యం.గౌస్. రమేష్. నర్సింలు. ఎమ్మెన్నార్ డాక్టర్ల బృందం తదితరులు పాల్గొన్నారు

# చదువుకున్న బడిపై మమకారం

### సొంత ఖర్చుతో పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణి

### హెడ్ కానిస్టేబుల్ నవీన్ కుమార్‌ను అభినందించిన ఉపాధ్యాయులు




**నవాబ్ పేట్ జూన్ 23(జనం సాక్షి) :** చిన్నప్పుడు తాను చదువుకున్న పాఠశాల అభివృద్ధికి ఆయన తన వంతు సాయం మంగళవారం అందించారు నవాబ్ పేట్ మండలం ఎల్లకొండ గ్రామానికి చేసిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ కావలి నవీన్ కుమార్ యాదవ్.ఎల్లకొండ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నోట్ బుక్స్ తన సొంత డబ్బులతో ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను చదువుకున్న గ్రామ పాఠశాల విద్యార్థులకు సహాయం చేయడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని, తమ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.విద్యే జీవితంలో విజయానికి పునాది అని పేర్కొన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన సమయంలో నోట్‌బుక్స్ అందించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని చదువులో ప్రతిభ కనబరచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# నిధులు ఫుల్, పనులు నిల్

### రెడ్డి కాలనీలో అభివృద్ధికి నోచుకొని అంతర్గత మురుగు కాలువ పనులు

### సర్పంచ్ నిర్లక్ష్య పనితీరు పై సర్వత్రా విమర్శలు

**నందిగామ జూన్ 23 (జనంసాక్షి) :** వర్షాకాలం సమీపిస్తునందున రోగాలు ప్రబలే ఆస్కారం ఉన్న ది.గ్రామపంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులు అప్రమత్తం కావాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేస్తున్న! నందిగామ మండలం సిడితాశీడ గ్రామపంచాయతీ ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యం వహించడంపై సర్వత్రా విమర్శలు వెలువెత్తుతున్నాయి. గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న రెడ్డి కాలనీలో అండర్ డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణం కోసం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ డి ఎం ఎఫ్ టి ద్వార రూ.20 లక్షలు, ఎస్ డి ఎఫ్ నిధులు రూ.10 లక్షలు మంజూరు చేయించారు. గత మే నెల 20 తేదీన రెడ్డి కాలనీకి వచ్చి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. నేటికీ 40 రోజులు కావస్తున్నా అతిగతి లేకపోవడంతో కాలనీ వాసులు దుర్వాసనను భరించలేకపోతున్నామని కాలనీకి చెందిన రాజా గౌడ్, విశ్వనాథ్, శ్రీకాంత్ గగ్గోలు పెడుతున్నారు. ప్రజల సంక్షేమార్థం అండర్ డ్రైనేజ్ నిర్మాణశీ చేపట్టి ప్రజల ఇబ్బందుల తొలగించాలని సర్పంచ్ గబ్రు చౌహన్, పాలకవర్గం సభ్యులకు పదే పదే చెప్పిన పట్టించుకున్న దాఖలాలే లేవని కాలనీ ప్రజలు ఆరోపిస్తున్నారు. కొందరి నాయకుల తీరు స్వలాభపేక్ష పై ఉన్న శ్రద్ధ అభివృద్ధి పనుల పై లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత ప్రజాప్రతినిధులు, పంచాయతీ అధికారులు అధికారులు స్పందించి అండర్ డ్రైనేజ్ పైపులైన్ నిర్మాణ పనులు చేపట్టాలని కోరుతున్నారు.



**సీడి తండా సర్పంచ్ గబ్రు చౌహాన్ వివరణ**

సీడి తండా లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్ లైన్ ఆలస్యంపై పైవిలేకరులు అతన్ని వివరణ కోరగా డ్రైనేజీ పైపులు చిన్న సైజు పైపులు ఉన్నాయని అవి వేస్తే మురుగునీరు సరిగా వెళ్లక మళ్లీ దెబ్బతింటుందని వాటి స్థానంలో పెద్ద సైజు పైపులు వేయాల్సి ఉందని అందుకే డ్రైనేజీ పనులు ఆలస్యం అవుతున్నాయని అంతేకాకుండా కాంట్రాక్టర్ కూడా ఆలస్యం చేస్తున్నాడని అన్నాడు. త్వరలోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్ లైన్ పూర్తి చేస్తామని ఆయన వివరణ ఇచ్చాడు.




# ఓటర్ల జాబితా సవరణలో నిర్లక్ష్యం వద్దు

### బీఎల్‌ఏలకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కీలక సూచనలు

**రాజేంద్రనగర్,జూన్23(జనంసాక్షి) :** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో బూత్ లెవెల్ ఏజెంట్లు అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ సూచించారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మైలార్‌దేవ్‌పల్లిలోని దుర్గా కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి అవగాహన, శిక్షణ శిబిరంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమానికి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి లు హాజరయ్యారు. ముందుగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎస్‌ఐఆర్ ప్రక్రియపై బీఎల్‌ఏలకు అవగాహన కల్పించగా, గుత్తా అమిత్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఓటర్ల జాబితా సవరణ విధానం, నిబంధనలను వివరించి శిక్షణ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా బీఎల్‌ఏలు క్షేత్రస్థాయిలో ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. కొత్త ఓటర్ల నమోదుతో పాటు మరణించిన వారు, ఇతర ప్రాంతాలకు మారిన వారి పేర్ల తొలగింపు, వివరాల్లో ఉన్న తప్పుల సవరణ వంటి అంశాలపై సమగ్రంగా పనిచేయాలని చెప్పారు.ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించాలని, ఎలాంటి అర్హులైన ఓటరు జాబితా నుంచి మిస్ కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బీఎల్‌ఏలు ఎన్నికల సంఘం నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ప్రజలకు సరైన సమాచారం అందిస్తూ పార్టీ శ్రేణులతో సమన్వయం చేసుకుని పనిచేయాలని సూచించారు.రాబోయే రోజుల్లో ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసి రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అయ్యేలా కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ధనుంజయ, రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, నార్సింగి, గుడిమల్కాపూర్ ఏం సి చైర్మన్లు కోట వేణు గౌడ్, తలారి మల్లేష్ ముదిరాజ్, పిసిసి ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి, సానెం శ్రీనివాస్ గౌడ్, ప్రేమ్ దాస్ గౌడ్, కె. రామకృష్ణారెడ్డి, కిరణ్, మాధవ రెడ్డి, ప్రేమ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రెయిన్ క్లాట్‌తో బాధపడుతున్న సంజీవకు సాయం

**యాచారం, జూన్ 23(జనం సాక్షి ) :** యాచారం మండల పరిధిలోని తులేకుర్దు గ్రామానికి చెందిన అంకని సంజీవకు ప్రమాదవశాత్తు బ్రెయిన్‌లో బ్లడ్ క్లాట్ అయింది. ప్రస్తుతం అతను చింతలకుంటలోని నాసా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న తులేకుర్దు గ్రామ సర్పంచ్ అంబోజి రమేష్ బాధితుడికి రూ. 5,000 ఆర్థిక సహాయం చేశాడు. అలాగే సంజీవతో పాటు చదువుకున్న ఎస్సెస్సీ బ్యాచ్ మిత్రులందరూ కలిసి రూ. 40,600 ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో తులేకుర్దు గ్రామ సర్పంచ్ అంబోజి రమేష్, బొల్లంపల్లి జగన్ మోహన్, రమేష్, నిరంజన్, రాఘవేందర్ రెడ్డి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరు మృతి



**జిల్లేడు చౌదరి గూడ (జనంసాక్షి) :** మండల పరిధి వనం పల్లి గ్రామానికి చెందిన వెంకటయ్య లాల్పాడు వెళ్లి తన ఇంటికి తిరిగి వెళ్లే క్రమంలో మార్గమధ్యలో ఎదురుగా వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టగా వెంకటయ్య (49) అక్కడికక్కడే మృతి చెందాడు మృతుని భార్య పద్మమ్మ ఫిర్యా దు మేరకు ఎస్సై విజయ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు .

## యూత్ కాంగ్రెస్ స్టేట్ మీడియా కో ఆర్డినేటర్‌గా మద్ది చైతన్య రెడ్డి

### సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తా : మద్ది చైతన్య రెడ్డి



**మహేశ్వరం,జూన్ 23(జనంసాక్షి):** యూత్ కాంగ్రెస్ స్టేట్ మీడియా కో ఆర్డినేటర్‌గా మహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామానికి చెందిన మద్ది చైతన్య రెడ్డిని యూత్ కాంగ్రెస్ జాతీయ మీడియా చైర్మన్ వరుణ్ పాండే ప్రకటించారు.ఈ సందర్భంగా మద్ది చైతన్య రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తానన్నారు.తనపై నమ్మకంతో స్టేట్ మీడియా కో ఆర్డినేటర్ పదవి అప్పగించిన కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే,సోనియా గాంధీ,రాహుల్ గాంధీ,సీఎం రేవంత్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయభాను చిబ్, ఇంచార్జ్ మణిశర్మ,యూత్ కాంగ్రెస్ స్టేట్ ప్రెసిడెంట్ జక్కిడి శివ చరణ్ రెడ్డికి,కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## అధికారులంతా చురుకుగా పని చేయాలి

### కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి




**మహేశ్వరం, జూన్23(జనంసాక్షి):**ఎన్నికల సంబంధిత అధికారులందరూ చురుకుగా పనిచేయాలని కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం కందుకూరు ఆర్డీవో కార్యాలయం నుంచి చౌరస్తా వరకు ఈనెల 25 నుంచి సర్ ప్రారంభం సందర్భంగా 2 కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కందుకూరు మండల కేంద్రంలో సర్ ప్రాముఖ్యతను వివరించారు.ఈ సందర్భంగా ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... ఎన్యూమరేషన్ దరఖాస్తు ఫామ్ ను పూర్తి చేసి బీఎల్వోలకు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో కందుకూరు తహశీల్దార్ గోపాల్,సీఐ వెంకటేశ్వర్లు,ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ నరేష్,డిప్యూటీ తహశీల్దార్లు శేఖర్, క్రాంతి కుమార్, సంతోష్,సూపర్ వైజర్లు, బీఎల్వోలు,పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సుల్తాన్‌పల్లి వాగు వద్ద భద్రతా చర్యలు



**శంషాబాద్, జూన్ 23(జనంసాక్షి) :** గత రాత్రి కురిసిన భారీ వర్షాలకు సుల్తాన్‌పల్లి గ్రామ పరిధిలోని ఈసీ వాగు ఉద్ధృతంగా ప్రవహించడంతో సుల్తాన్‌పల్లి, మొయినాబాద్ రహదారి నీటమునిగింది. ఈ నేపథ్యంలో ఫ్యూచర్ సిటీ కమిషనర్ తరుణ్ జోషి , చేవెళ్ల జోన్ డీసీపీ యోగేష్ గౌతమ్ , శంషాబాద్ ఇన్‌స్పెక్టర్ కె. నరేందర్ రెడ్డి, ఎస్ఐ సయ్యద్ సాదత్ అలీతో పాటు పోలీసు సిబ్బంది వాగును పరిశీలించి ప్రజలు ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లకుండా బారికేడ్లు ఏర్పాటు చేశారు.అనంతరం కమిషనర్ గ్రామస్తులకు వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాలు, విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని, పాత ఇళ్లను ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్ 112కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళులు

### అర్పించిన పలువురు బిజెపి నేతలు



**హయత్ నగర్, జూన్ 23 (జనం సాక్షి ) :** డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గం లోని హస్తినాపురం డివిజన్ అధ్యక్షులు ఎరుకల మల్లేష్ గౌడ్, డి.ఆర్.డి.ఎల్ చౌరస్తాలో పాశం జీవన్ రెడ్డి, కాటన్ శేఖర్ గౌడ్, జెడ్పీ రోడ్డు ఆర్ఎస్ఎస్ జంక్షన్ వద్ద గౌని వెంకటేష్ గౌడ్, కంది శ్రీనివాస్ రెడ్డి ల పర్యవేక్షణలో కార్యక్రమాలు నిర్వహించి, శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎరుకల మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ "ఒకే దేశంలో రెండు విధానాలు, రెండు జెండాలు, రెండు రాజ్యాంగాలు ఉండకూడదు" అనే సిద్ధాంతం తో దేశ సమైక్యత కోసం పోరాడిన జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ అని పేర్కొన్నారు. కాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగమేనని నమ్మి దేశం కోసం తన ప్రాణాలను అర్పించిన మహానేతగా ఆయనను స్మరించారు. శ్యామా ప్రసాద్ ముఖర్జీ కలలను సాకారం చేస్తూ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం లోని కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్ 370ను రద్దు చేసిందని తెలిపారు. అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జీవితం, దేశానికి చేసిన సేవలు, ఆయన త్యాగాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర, జిల్లా, డివిజన్ నాయకులు, వివిధ మోర్చాల నాయకులు, నాయకురాలు, శక్తి కేంద్ర ఇన్‌చార్జీలు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దొంగతనాలకు పాల్పడే నిందితుడి అరెస్ట్



**అంబర్పేట్ జూన్ 23 (జనం సాక్షి) :** అంబర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రిపూట తాళాలు పగలగొట్టి దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడు మల్యాల శ్రీనివాస్ (40) వృత్తిరీత్యా ఉబర్ డ్రైవర్ అశోక్ నగర్ పార్సిగుట్ట నివాసి ని అంబర్పేట్ 6 నెంబర్ వద్ద అంబర్పేట్ పోలీసులుఅరెస్టు చేశారు. అతని వద్ద నుండి భారీగా చోరీ చేసిన సొమ్మును స్వాధీనం పరుచుకున్నారు. ఈనెల 17న కమలానగర్ కు చెందిన మహమ్మద్ జావిద్ అనే వ్యక్తి తన ఇంట్లో తాళాలు పగలగొట్టి నగదు బంగారం విదేశీ కరెన్సీ,స్మార్ట్ టీవీ, ఇతర వస్తువులు దొంగిలించబడినట్లు అంబర్పేట్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. సాంకేతిక ఆధారాలు క్షేత్రస్థాయి విచారణ ద్వారా అంబర్పేట్ క్రైమ్ టీం నిందితుడిని చాకచక్యంగా పట్టుకుంది. విచారణలో భాగంగా అంబర్పేట్ తో పాటు బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కూడా మరో దొంగతనాన్ని చేసినట్లు నిందితుడు ఒప్పుకున్నాడు. ఈ సందర్భంగా ప్రజలకు పోలీసులు పలు సూచనలు చేశారు.

రాత్రి పడుకునే ముందు తలుపులు, కిటికీలు గేట్లు సరిగ్గా లాక్ చేసుకోవాలన్నారు. ఇంటి ముందు సీసీ కెమెరాలు, సెక్యూరిటీ అలారాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. విలువైన వస్తువులను బయటకు కనిపించేలా ఉంచకూడదు. అనుమానస్పద వ్యక్తులు వాహనాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని చెప్పారు. ఈ కేసును సికింద్రాబాద్ జోన్ డిసిపి రక్షితమూర్తి ఐ.పీ.ఎస్ మరియు జె. నర్సయ్య అడిషనల్ డీసీపీ జి జగన్ ఏ.సి.పి ఓయూ డివిజన్ అధికారుల పర్యవేక్షణలో అంబర్పేట్ ఇన్స్పెక్టర్ టి కిరణ్ కుమార్ నేతృత్వంలో డి.ఐ మొహమ్మద్ హఫీసుద్దీన్ మరియు క్రైమ్ టీం విజయవంతంగా చేదించగలిగారు.

## ప్రీ-ప్రైమరీ పాఠశాలను సద్వినియోగం చేసుకోండి

### మండల ఎంఈఓ జగదీశ్వర్



**అబ్దుల్లాపూర్‌మెట్, జూన్ 23(జనంసాక్షి) :** మండల ప్రజా పరిషత్ ప్రభుత్వ పాఠశాల, రావి నారాయణరెడ్డి కాలనీలో నూతనంగా ప్రారంభించిన ప్రీ-ప్రైమరీ పాఠశాలను స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి (ఎంఈఓ) జగదీశ్వర్ పిలుపునిచ్చారు.పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, చిన్నారులకు నాణ్యమైన విద్యను ప్రభుత్వ పాఠశాలల ద్వారా అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ప్రీ-ప్రైమరీ స్థాయి నుంచే విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడం ద్వారా వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయవచ్చని పేర్కొన్నారు.ఈ సందర్భంగా చిన్నారులకు చాక్లెట్లు, బిస్కెట్లు, పలకలు పంపిణీ చేసి వారి ఆనందంలో భాగస్వాములయ్యారు. అనంతరం స్వచ్ఛంద సంస్థ "అపార్డ్ ఇండియా" ఆధ్వర్యంలో 4వ తరగతి విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలు, స్కూల్ బ్యాగులను అందజేశారు.కార్యక్రమంలో అపార్డ్ ఇండియా జిల్లా కార్యదర్శి బ్రహ్మయ్య, సరోజ , మాజీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, ప్రధానోపాధ్యాయురాలు అనిత, విద్యా కమిటీ చైర్మన్ కాటి అరుణ, ఉపాధ్యాయులు జ్ఞానసుందరి, నాగసింధు, చంద్రలీల తదితరులు పాల్గొన్నారు.

## మండల అభివృద్ధి కోసం ఎన్ని నిధులైన ఇస్తా

### శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



**మర్పల్లి జూన్ 22 (జనంసాక్షి) :** మండల అభివృద్ధి కోసం ఎన్ని నిధులైన ఇస్తా నాని శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ హామీ ఇచ్చారు. సోమవారం మర్పల్లి మండల సర్పంచుల సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ఎండి రఫీయోద్దీన్, వారి కార్యవర్గం ప్రసాద్ కుమార్ ను మర్యాదపూర్వ కలిసి శాలువా శాలువా పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా శాసనసభ పతి ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది శాసనసభాపతిగా మీ ఎమ్మెల్యే నేను నియోజక వర్గ ప్రజలకు అందుబాటులో ఉంటానని, గ్రామాలలో ఎలాంటి అవసరాలు ఉన్న నాకు నా దృష్టికి తీసుకు వస్తే వెంటనే నిధులు కేటాయించి మండలాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఆయన అన్నారు. అనంతరం సర్పంచ్ల సంఘం మండల కార్యవర్గానికి, సర్పంచులకు స్పీకర్ శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెం రాములు యాదవ్ జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు యు రవీందర్, సర్పంచులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు ఎస్ కొండల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సురేష్, సర్పంచులు, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళులు

### అర్పించిన పలువురు బిజెపి నేతలు



**హయత్ నగర్, జూన్ 23 ( జనం సాక్షి ) :** భారతీయ జనతా పార్టీ హయత్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా హయత్‌నగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూల మాలాలు వేసి, ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ భారతదేశ సమైక్యత, జాతీయ సమగ్రత కోసం డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ చేసిన త్యాగం చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశం కోసం ఆయన చేసిన సేవలు, జాతీయవాద భావజాలం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అర్బన్ ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉగాది ఎల్లప్ప, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవింద చారి, నాయకులు ఇట్టబోయిన నర్సింహా, బొడ్డుపల్లి జనార్దన్, శంకర్ నాయక్, శక్తి సింగ్, మధుసూదన్, జంగా రెడ్డి, మొగులయ్య, బాలు నాయక్, అమల్ నాయక్, జెల్లా నర్సింహా, ఎర్ర శ్రీనివాస్, అరుణ్, విష్ణు, ఎర్ర ప్రేమ్, అభిలాష్, భారత్, మహిళా నాయకులు పార్వతి, గీత, సైదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# కారు-ఆటో ఢీకొని నలుగురు విద్యార్థులకు గాయాలు



**ధారూర్ జూన్ 23(జనంసాక్షి) :** మండల పరిధిలోని కోట్‌పల్లి ప్రాజెక్టు ఆలుగు సమీపంలోని మూల మలుపు వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు విద్యార్థినులు గాయపడ్డారు.వికారాబాద్‌లోని కొత్తగాడి హాస్టల్‌కు వెళ్తున్న ఆటోను ఎదురుగా వచ్చిన కారు ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.పెద్దేముల్ మండలం జనగాం గ్రామానికి చెందిన నవీన.స్వాతి.శ్వేత. త్రిప అనే విద్యార్థినులు గాయపడ్డారు.స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన వారిని చికిత్స నిమిత్తం తాండూర్ లోని ప్రభుత్వా ఆసుపత్రికి తరలించారు.ప్రమాదానికి కారణమైన కారు నంబర్ టి జి.34 8133 కాగా దానిని శశికిరణ్ మిషన్ భగీరథ ఏఈగా కోట్‌పల్లి మండలంలో విధులు నిర్వహిస్తున్నరు.ఆటో నంబర్ టియస్ 07 యుఎ 3317.డ్రైవర్ లక్ష్మణ్. నడుపగ మూల మలుపు వద్ద వేగంగా వచ్చిన కారు ఆటోను ఢీకొనడంతో ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. ఘటనపై పోలీసుల కు ఎ లాంటి ఫిర్యాదు అందలేదు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద అన్న ప్రసాద వితరణలో గురుకుల ఉపాధ్యాయులు



**శామీర్ పేట, జూన్ 23 ( జనం సాక్షి ) :** శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్న ప్రసాద వితరణ చేపట్టారు. మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళ వారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద మండల కేంద్రం శామీర్ పేట లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల అధ్యాపకుల బృందం అన్నదానం చేపట్టగా శ్రీనివాస చారి, వారి కుటుంబ సభ్యులు అన్నదానానికి సహకరించారు. ఎల్లమ్మ తల్లి ఆలయానికి విచ్చేసే భక్తులు, మాజీ ప్రజాప్రతి నిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.

# లాలాపేట ఫ్లైఓవర్ వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతి



సికింద్రాబాద్ (జనంసాక్షి): లాలాపేట ఫ్లైఓవర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం ఉదయం సుమారు 40-45 ఏళ్ల గుర్తుతెలియని వ్యక్తి అపస్మారక స్థితిలో పడి పోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే '108' అంబులెన్స్‌లో అతడిని గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స అనంతరం స్పృహలోకి వచ్చిన సదరు వ్యక్తి, తదుపరి వైద్యం చేయించుకోవడానికి నిరాకరించి వైద్యుల సలహాపై ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యాడు. అయితే, ఆసుపత్రి నుంచి బయటకు వచ్చి రోడ్డుపైకి చేరిన కొద్దిసేపటికే అతడు మళ్లీ కుప్పకూలి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, మృతుడి వివరాలకై దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యార్థిపై దురుసు ప్రవర్తన ఘటనపై స్పందించిన బిఆర్ఎస్‌వి యువజన విభాగం



**తాండూరు జూన్ 23(జనంసాక్షి)**కరణ్ కోట్‌లోని ఒక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ఒక విద్యార్థిని తిట్టడమే కాకుండా, శారీరకంగా దండించాడనే వార్తలపై బిఆర్ఎస్ వి యువజన విభాగం నాయకులు స్పందించారు. వారు సదరు పాఠశాలను సందర్శించి, సంబంధిత అధికారులతో మాట్లాడారు. విద్యార్థులను ఎల్లప్పుడూ సంరక్షణ, గౌరవ మర్యాదలతో చూసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పాఠశాల సిబ్బందిని నాయకులు ఆదేశించారు.పాఠశాలలో సురక్షితమైన, విద్యార్థి స్నేహపూర్వక వాతావరణాన్ని పెంపొందించాలని, విద్యార్థుల సమస్యలను బాధ్యతాయుతంగా పరిష్కరించాలని పాఠశాల యాజమాన్యాన్ని కోరిన ప్రతినిధి బృందంలో దత్తాత్రేయ రావు, కొర్ర సందీప్, వినోద్ కుమార్, భాను ప్రకాష్ మరియు తౌసీఫ్ షకీల్ తదితరులు ఉన్నారు.



# బూత్ లెవెల్ ఆఫీసర్లకు సర్ కిట్లు పంపిణీ

### తలకొండపల్లి తహసిల్దార్ కే.రమేష్

**తలకొండపల్లి జూన్ 23(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ (సర్)ను ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు తలకొండపల్లి మండలంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం కొనసాగుతుందని తాహసిల్దార్ కే.రమేష్ తెలిపారు.మంగళవారం మండల రెవెన్యూ కార్యాలయంలో బిఎల్ఓ.లకు సర్ పై అవగాహన కల్పించి,అవసరమైన కిట్లను పంపిణీ చేశారు.ప్రతి ఇంటికి బిఎల్ఓలు వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించాలని,అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించి పారదర్శకమైన ఓటరు జాబితాను సిద్ధం చేయాలని తహసిల్దార్ సూచించారు.కార్యక్రమంలో ఆర్ఐలు శ్రవణ్ కుమార్,శ్రీకాంత్, జిపిఓలు,బిఎల్ఓలు,కార్యాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# స్కూటీ, బైక్ ఢీ.. ఒకరు మృతి




**కుల్కచర్ల, జూన్ 23 (జనంసాక్షి) :** కుల్కచర్ల గ్రామ శివారులోని ఘనాపూర్ క్రాస్ రోడ్ వద్ద సాయంత్రం టీవీఎస్ జూపిటర్ స్కూటీ, ప్యాషన్ ప్రో మోటార్ సైకిల్ ఢీకొనడం జరిగింది.ఈ ప్రమాదంలో టీవీఎస్ జూపిటర్ వాహనదారుడు కత్రావత్ చంద్ర (65), దీప్లా నాయక్ తండా నివాసి తీవ్ర తలకు గాయాలపాలై మృతి చెందాడు. ప్యాషన్ ప్రో మోటార్ సైకిల్‌పై ప్రయాణిస్తున్న ముజాహిద్పూర్ గ్రామానికి చెందిన గణేష్, కృష్ణలు గాయపడ్డారు.డయల్-100 ద్వారా సమాచారం అందగానే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని 108 అంబులెన్స్ ద్వారా క్షతగాత్రులను ప్రభుత్వ ఆసుపత్రి, పరిగికి తరలించారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళి

**చేవెళ్ల, జూన్ 23 (జనంసాక్షి)** భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం చేవెళ్లలో బీజేపీ మునిసిపల్ పట్టణ అధ్యక్షుడు అతెల్లి అనంత్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన దేశానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా అనంత్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ సమైక్యత, జాతీయవాద భావజాలం కోసం డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుంచం శ్రీనివాస్, ఆంజనేయులు గౌడ్, జయశంకర్ గౌడ్, కరికె సత్యనారాయణ, పత్తి సత్యనారాయణ, మధుకర్ రెడ్డి, సిహెచ్.శ్రీనివాస్ పాల్గొన్నారు.



## గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరు మృతి



**జిల్లేడు చౌదరి గూడ (జనంసాక్షి) :** మండల పరిధి వనం పల్లి గ్రామానికి చెందిన వెంకటయ్య లాల్పాడు వెళ్లి తన ఇంటికి తిరిగి వెళ్లే క్రమంలో మార్గమధ్యలో ఎదురుగా వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టగా వెంకటయ్య (49) అక్కడికక్కడే మృతి చెందాడు మృతుని భార్య పద్మమ్మ ఫిర్యా దు మేరకు ఎస్సై విజయ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు .

## యూత్ కాంగ్రెస్ స్టేట్ మీడియా కో ఆర్డినేటర్‌గా మద్ది చైతన్య రెడ్డి

### సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తా : మద్ది చైతన్య రెడ్డి



**మహేశ్వరం,జూన్ 23(జనంసాక్షి):** యూత్ కాంగ్రెస్ స్టేట్ మీడియా కో ఆర్డినేటర్‌గా మహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామానికి చెందిన మద్ది చైతన్య రెడ్డిని యూత్ కాంగ్రెస్ జాతీయ మీడియా చైర్మన్ వరుణ్ పాండే ప్రకటించారు.ఈ సందర్భంగా మద్ది చైతన్య రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తానన్నారు.తనపై నమ్మకంతో స్టేట్ మీడియా కో ఆర్డినేటర్ పదవి అప్పగించిన కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే,సోనియా గాంధీ,రాహుల్ గాంధీ,సీఎం రేవంత్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయభాను చిబ్, ఇంచార్జ్ మణిశర్మ,యూత్ కాంగ్రెస్ స్టేట్ ప్రెసిడెంట్ జక్కిడి శివ చరణ్ రెడ్డికి,కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## తాండూరు వీరశైవ సమాజం యువకుడికి అరుదైన గిన్నిస్ రికార్డు



**తాండూరు జూన్ 23(జనంసాక్షి)** తాండూరు వీరశైవ సమాజ సర్వ సభ్యుడు, భద్రేశ్వర దేవస్థాన పూజారి మడపతి విజయకుమార్ స్వామి కుమారుడు ఎం. వినయ్ కుమార్ అరుదైన ఘనత సాధించారు. ఈ నెల 13వ తేదీన భారతదేశం-చైనా సరిహద్దులో, లదాక్ లోని ఉమ్లింగ్ లా శిఖరాన్ని అధిరోహించి వినయ్ కుమార్ గిన్నిస్ వరల్డ్ రికార్డు నెలకొల్పారు. సముద్ర మట్టానికి 19,024 అడుగుల ఎత్తులో ఉన్న ఈ శిఖరం ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన మోటారబుల్ రోడ్‌గా గుర్తింపు పొందింది. మైనస్ డిగ్రీల ఉష్ణోగ్రత, అత్యల్ప ఆక్సిజన్ స్థాయిలు, కఠిన వాతావరణ పరిస్థితులను అధిగమించి ఆయన ఈ రికార్డు సాధించడం విశేషం.ఈ సందర్భంగా తాండూరు వీరశైవ సమాజం వినయ్ కుమార్‌ను అభినందించింది. శ్రీ భద్రేశ్వరుని మరియు సమాజ పెద్దల ఆశీస్సులతో ఇటువంటి రికార్డులు మరెన్నో సాధించి, మన ప్రాంతానికి మరింత కీర్తి తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని సమాజ సభ్యులు తెలిపారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడంలో మోసం



**జిల్లేడు చౌదరి గూడ (జనం సాక్షి) :** మండల కేంద్రంలో ఆగ్రో, ఫర్టిలైజర్ షాప్ లలో రైతులు మోసపోతున్నారు రైతు తన సావుకారి అని నమ్మే మోసపోతున్నారని మండల బీఎస్పీ అధ్యక్షుడు చెన్నయ్య పేర్కొన్నాడు. ప్రభుత్వము ఒకపక్క యూరియాకు యాప్ లో నిబంధన పెట్టడంతో షావుకారి దగ్గర ఖాతా పెట్టిన రైతులకు ఎంత కావాలంటే అంత యూరియా విత్తనాలు అందుతున్నాయి వాటికి వడ్డీకి వడ్డీ రూపంలో చక్ర వడ్డీలు చక్ర వడ్డీలు వేసి రైతు కట్టలేక అప్పుల బారిన పడుతున్నాడు తను పండించిన పంట కూడా వేరే వాళ్లకు అమ్మకుండా ఆ షావుకారే ఎత్తుకెళ్లడం జరుగుతుందని మండల్ బహుజన సమాజ్వాది పార్టీ అధ్యక్షుడు చెన్నయ్య పేర్కొన్నారు రైతులు షావుకారులను నమ్మకూడదని పంటకు తగిన ఎరువులు వాడి అప్పుల పాలు కాకుండా ఉండాలని చెన్నయ్య కోరారు.

## డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళులు

### అర్పించిన పలువురు బిజెపి నేతలు



**హయత్ నగర్, జూన్ 23 (జనం సాక్షి ) :** డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గం లోని హస్తినాపురం డివిజన్ అధ్యక్షులు ఎరుకల మల్లేష్ గౌడ్, డి.ఆర్.డి.ఎల్ చౌరస్తాలో పాశం జీవన్ రెడ్డి, కాటన్ శేఖర్ గౌడ్, జెడ్పీ రోడ్డు ఆర్ఎస్ఎస్ జంక్షన్ వద్ద గౌని వెంకటేష్ గౌడ్, కంది శ్రీనివాస్ రెడ్డి ల పర్యవేక్షణలో కార్యక్రమాలు నిర్వహించి, శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎరుకల మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ "ఒకే దేశంలో రెండు విధానాలు, రెండు జెండాలు, రెండు రాజ్యాంగాలు ఉండకూడదు" అనే సిద్ధాంతం తో దేశ సమైక్యత కోసం పోరాడిన జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ అని పేర్కొన్నారు. కాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగమేనని నమ్మి దేశం కోసం తన ప్రాణాలను అర్పించిన మహానేతగా ఆయనను స్మరించారు. శ్యామా ప్రసాద్ ముఖర్జీ కలలను సాకారం చేస్తూ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం లోని కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్ 370ను రద్దు చేసిందని తెలిపారు. అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జీవితం, దేశానికి చేసిన సేవలు, ఆయన త్యాగాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర, జిల్లా, డివిజన్ నాయకులు, వివిధ మోర్చాల నాయకులు, నాయకురాలు, శక్తి కేంద్ర ఇన్‌చార్జీలు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కోట్ పల్లిలో మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన 2కె వాక్, మానవహారం



**కోట్ పల్లి జూన్ 23(జనంసాక్షి):** మాదకద్రవ్యాల మహమ్మారిని తరిమికొట్టాలనే సంకల్పంతో కోట్ పల్లిలో మంగళవారం భారీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఐ శైలజ మరియు పోలీసు సిబ్బంది ఆధ్వర్యంలో కోట్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి 2ఖ వాక్ నిర్వహించారు. ఈ వాక్‌లో సుమారు 250 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని మాదకద్రవ్యాల వ్యతిరేక నినాదాలు చేశారు. వాక్ అనంతరం మండలంలోని ప్రధాన చౌరస్తా వద్ద విద్యార్థులు స్థానిక ప్రజలతో కలిసి మానవ హారం ఏర్పాటు చేశారు. మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా సమాజమంతా ఏకమైందని ఈ మానవహారం చాటి చెప్పింది. ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ.... మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించారు. డ్రగ్స్ వల్ల యువత ఆరోగ్యం పాడవడంతో పాటు కుటుంబాలు, సమాజం కూడా తీవ్రంగా నష్టపోతుందని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలకు సంబంధించిన ఏదైనా సమాచారం తెలిస్తే వెంటనే ఈగిల్ ఫోర్స్ టోల్ ఫ్రీ నంబర్ 1908 కు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అగ్నివీర్‌లో ఎంపికైన దేవరయాంజాల్ విద్యార్థి జి. గోవింద



**శామీర్‌పేట్, జూన్ 23(జనంసాక్షి) :** దేవరయాంజాల్ గ్రామానికి చెందిన విద్యార్థి జి.గోవింద భారత సైన్యంలో అగ్నివీర్ నియామక ప్రక్రియలో విజయం సాధించి,2026 జూన్ 24న మహారాష్ట్రలోని ఆర్మీ సెంటర్‌కు ఎంపికైనందుకు ఆర్ టి ఏ జైపాల్ రెడ్డి అభినందించారు.గోవింద 2024 సంవత్సరంలో దేవరయాంజాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పూర్తి చేయడంతో పాటు ఎన్సీసీ 5 తెలంగాణ బెటాలియన్‌లో సేవలందించాడు. 2025లో నిర్వహించిన అగ్నివీర్ ఆర్మీ రిక్రూట్‌మెంట్‌లో పాల్గొని అర్హత సాధించి,తుదకు భారత సైన్యంలో ఎంపిక కావడం పాఠశాలకే కాకుండా గ్రామానికి కూడా గర్వకారణమైంది.విద్యార్థి విజయానికి పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఆర్.రాధిక ప్రోత్సాహం,మార్గ దర్శకత్వం ఎంతో దోహదపడింది.ఎన్సీసీ కోటా ద్వారా అగ్నివీర్‌కు దరఖాస్తు చేసుకునే విధానం నుంచి ఎంపిక ప్రక్రియ వరకు ఆమె అందించిన సూచనలు,సహకారం గోవింద విజయానికి కీలకంగా నిలిచాయి.అలాగే ఆర్మీ ఉద్యోగానికి అవసరమైన ధ్రువపత్రాలు,ఇతర పత్రాలను సకాలంలో పొందేందుకు జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని శామీర్‌పేట్ మండల కార్యాలయం ద్వారా అవసర మైన సహాయ సహకారాలు అందించారు. ఈ సందర్భంగా విద్యార్థి జి.గోవింద మాట్లాడుతూ.. తన విజయానికి అన్ని విధాలుగా సహకరించి ప్రోత్సహించిన ఫిజికల్ డైరెక్టర్ ఆర్. రాధికకి,జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ..దేవరయాంజాల్ గ్రామానికి చెందిన విద్యార్థి జి.గోవింద మహారాష్ట్రలోని ఆర్మీ సెంటర్‌కు ఎంపిక కావడం మనందరికీ గర్వకారణం. యువత దేశ సేవ పట్ల ఆసక్తి చూపుతూ సైన్యంలో చేరడం అభినందనీయమని పేర్కొన్నారు.విద్యార్థి గోవిందను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకుని దేశానికి, సమాజానికి సేవ చేయ్యాలని ఆశీర్వదించారు.

## కారు-ఆటో ఢీకొని నలుగురు విద్యార్థులకు గాయాలు

**ధారూర్ జూన్ 23(జనంసాక్షి) :** మండల పరిధిలోని కోట్‌పల్లి ప్రాజెక్టు ఆలుగు సమీపంలోని మూల మలుపు వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు విద్యార్థినులు గాయపడ్డారు.వికారాబాద్‌లోని కొత్తగాడి హాస్టల్‌కు వెళ్తున్న ఆటోను ఎదురుగా వచ్చిన కారు ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.పెద్దేముల్ మండలం జనగాం గ్రామానికి చెందిన నవీన.స్వాతి.శ్వేత. త్రిప అనే విద్యార్థినులు గాయపడ్డారు.